



రైలుకు జెండా ఊపుతున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, అధికారులు

రైలులో ప్రయాణిస్తున్న వర్మ, నాయకర్

అరుణాచలం రైలుకు పచ్చ జెండా

- ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

నరసాపురం/భీమవరం టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): నరసాపురం - తిరువణ్ణామలై (అరుణాచలం) ప్రత్యేక రైలు రెగ్యులర్ చేయిస్తామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ చెప్పారు. నరసాపురం రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరే తిరువణ్ణామలై ఎక్స్‌ప్రెస్‌కు విప్ నాయకర్‌తో కలిసి బుధవారం ఆయన పచ్చజెండా ఊపారు. ఇద్దరూ భీమవరం వరకు రైలులో ప్రయాణించారు. భీమవరంలో ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు వారికి స్వాగతం పలికారు. పాలకొల్లు, భీమవరం, ఆకివీడు స్టేషన్లలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున్న రైలుకు స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి వర్మ మాట్లాడుతూ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు ప్రాంత ప్రజలు అరుణాచలం వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారానికి మూడుసార్లు నడిపేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నరసాపురం- చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అనుమతి రైల్వే బోర్డు వద్ద పెండింగ్‌లో ఉందని, నరసాపురం స్టేషన్‌లో పనులు పూర్తికాగానే ఈ రైలు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ విప్ నాయకర్ మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న రైళ్లను పట్టాలెక్కించేందుకు కేంద్ర మంత్రి కృషి చేయాలన్నారు. పొత్తూరి రామరాజు, రైల్వే ఏడీఆర్‌ఎం కె.శ్రీనివాసరావు, డీసీఎం రాంబాబు, రైల్వే బోర్డు సభ్యుడు నడిపూడి పండు, ఎస్‌ఎం మధుబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, డీఆర్‌యూసీ సభ్యుడు జక్కంపూడి కుమార్, బీజేపీ నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్ రాజు, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో వామపక్షాలు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు నిర్వహించిన భారీ ప్రదర్శన

సమ్మె సక్సెస్

కదం తొక్కిన కార్మికులు

భారీ ప్రదర్శన, ర్యాలీ

కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లాలో బుధవారం నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. దేశవ్యాప్తంగా 10 గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు నిర్వహించిన బంద్ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. ప్రధాన పట్టణాలు, పలు గ్రామాల్లో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. గోదాముల్లో సరకులకు ఎగుమతులు దిగుమతులు నిలిచిపోయాయి. జిల్లా కేంద్రం భీమవరంలో వామపక్షాలు, అనుబంధాల సంఘాలు భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ఎర్రజెండాలతో పట్టణం ఎరుపెక్కింది. జిల్లా వాణిజ్య కేంద్రం తాడేపల్లిగూడెం పట్టణంలో బంద్ ప్రభావం ఎక్కువ ఉంది. కార్మిక, కర్షక, బ్యాంక్, జీవిత బీమా వంటి ప్రభుత్వం రంగ సంస్థల ఉద్యోగ సంఘాల నాయకులు బంద్‌కు మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు.



తాడేపల్లిగూడెంలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ

వ్యవసాయ మార్కెట్ కమిటీల రిజర్వేషన్

గందరగోళం

తరచూ మార్పులు చేస్తున్న జిల్లా అధికారులు

- ఇన్‌చార్జి మంత్రి సీరియస్
- పాత రిజర్వేషన్‌లే మళ్లీ ఖరారు



వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రెండు రోజుల వ్యవధిలో మార్పు చేసిన రిజర్వేషన్ ఇలా ఉంది.

మార్కెట్ కమిటీ	6న రిజర్వేషన్ ఇలా..	8న రిజర్వేషన్ ఇలా..
ఉండి	ఓసీ	ఓసీ
ఆకివీడు	బీసీ (మహిళ)	బీసీ
ఆచంట	ఎస్సీ (మహిళ)	బీసీ(మహిళ)
పెనుగొండ	ఓసీ	ఓసీ
అత్తిలి	ఓసీ (మహిళ)	ఓసీ
తణుకు	ఎస్సీ	ఎస్సీ
భీమవరం	ఎస్టీ(మహిళ)	ఓసీ (మహిళ)
పాలకొల్లు	బీసీ	బీసీ
తాడేపల్లిగూడెం	ఓసీ(మహిళ)	ఎస్సీ (మహిళ)
నరసాపురం	బీసీ(మైనారిటీ)	ఓసీ

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

వ్యవసాయ మార్కెట్ కమిటీల నియామకంలో జిల్లా అధికారులు దోబూచులాడుతున్నారు. పాలకవర్గ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ తరచు మార్పులు చేస్తున్నారు. ఇది నియోజకవర్గాల్లో గందరగోళానికి గురిచేస్తోంది. గతంలో రిజర్వేషన్లు ప్రకటించడమే కాకుండా ఉండి, ఆకివీడు, తాడేపల్లిగూడెం, తణుకు, అత్తిలి మార్కెట్ కమిటీలను నియమించేశారు. రెండు రోజుల క్రితం రిజర్వేషన్‌లు మార్పు చేస్తూ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెట్ కమిటీలకు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 6న మార్పు చేసిన రిజర్వేషన్లను ఏఎంసీలకు పంపించారు. ఈ విషయం అధిష్ఠానానికి వెళ్లింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కూడా మార్పులను సీరియస్‌గా తీసుకున్నట్టు సమాచారం. రిజర్వేషన్లు మార్పు చేయడంపై జిల్లా అధికారులపై సీరియస్ అయ్యారు. మార్కెటింగ్ కమిషనర్ సైతం కారాలు మిరియాలు నూరారు. రిజర్వేషన్‌ల మార్పు విషయంలో జిల్లాలో పెద్ద చర్చకే దారితీసింది. ఎవరికితోచిన రీతిలో వారు సోషల్ మీడియాలో స్పందించారు. ఆశావహుల్లోనూ అసంతృప్తి చెలరేగింది. ఇప్పటికే ఏఎంసీ చైర్మన్‌లుగా ప్రకటించడంతో వారంతా మనోవేదనకు లోనయ్యారు. ఇదంతా గ్రహించిన ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా అధికారులపై సీరియస్ అయినట్టు విశ్వసనీయ సమాచారం. దాంతో మూడు నెలలు క్రితం ప్రకటించిన రిజర్వేషన్‌లనే ఖరారు చేస్తూ ఈ నెల 8న మళ్లీ ఉత్తర్వులు జారీచేశారు.



పాలకోడేరు మండలం వేండ్ర జడ్పీ పాఠశాలలో సిద్ధం చేసిన వేదిక

నేడు మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్

- **1960 పాఠశాలలు, 121 కళాశాలల్లో ఏర్పాట్లు**

భీమవరం రూరల్, జూలై9(ఆంధ్రజ్యోతి): మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 1960 పాఠశాలలు, 121 కళాశాలల్లో గురువారం మీటింగ్‌కు సిద్ధం చేశారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని పాలకోడేరు మండలం వేండ్ర జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేశారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులకు, పూర్వ విద్యార్థులకు మీటింగ్‌కు రావాలని అధికారులు, ఉపాధ్యాయులు ఆహ్వానాలు పంపించారు. అమ్మ పేరుతో విద్యార్థులు మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తారు. పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ పాఠశాల పండుగగా నిర్వహించనున్నారు.

641.5 కిలోల గంజాయి ధ్వంసం

- జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 64 కేసులలో స్వాధీనం
- బందోబస్తు నడుమ గుంటూరు తరలింపు



ఎస్పీ సమక్షంలో గంజాయి ధ్వంసం

భీమవరం క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయిని గుంటూరు తరలించి ధ్వంసం చేశారు. జిల్లాలోని 23 పోలీస్ స్టేషన్ల పరిధిలో 64 కేసులలో 641.544 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లా కొండవీడుకు మంగళవారం తరలించారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఏఎస్పీ వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద సభ్యులుగా ఉన్న 'డ్రగ్ డిస్పోజల్ కమిటీ', మధ్యవర్తుల ఆధ్వర్యంలో బుధవారం గంజాయి ధ్వంసం చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మధ్యవర్తుల సమక్షంలో కేసుల వారీగా గంజాయి తూకం వేసి పరిశీలించారు. మొత్తం 64 కేసులలో 641.544 కిలోల గంజాయిని ప్రత్యేక కవర్లు, సంచులలో పెట్టి, వాటికి లక్క సీలు వేశారు. గంజాయి సంచులను పోలీసు బందోబస్తు నడుమ గుంటూరు తరలించారు. కొండవీడు పరిధిలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మొదటి బాయిలర్‌లో వేసి ధ్వంసం చేశారు. ఈ మొత్తం ప్రక్రియను వీడియో, ఫొటోగ్రఫీ ద్వారా నమోదు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ డీఎస్పీ కె.మానస, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వి.పుల్లారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, భీమవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.బాలరాజు, మధ్యవర్తులు పాల్గొన్నారు.

మరింత పెరిగిన గోదావరి



కోడేరు వద్ద గోదావరి ఉధృతి

ఆచంట, జూలై9(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరిలో వరద నీరు పెరుగుతోంది. గత మూడు రోజులుగా కోడేరు పుష్కరఘాట్‌లోకి వరద నీరు చేరింది. బుధవారం ప్రవాహం మరింత పెరిగింది. అధికారులు సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

పోలీసుల పల్లె నిద్ర



మొగల్తూరు, జూలై9(ఆంధ్రజ్యోతి): గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ జి.వాసు సూచించారు. కాళీపట్నంలో బుధవారం రాత్రి పల్లె నిద్ర చేశారు. గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు చేశారు.

విద్యార్థుల గ్రేడింగ్ నమోదు చేయండి



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈవో నారాయణ

వేండ్ర జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో నారాయణ

పాలకోడేరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో విద్యార్థుల గ్రేడింగ్ ప్రతి నెల నమోదు చేయాలని డీఈవో నారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. వేండ్ర జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. పదో తరగతి విద్యార్థులతో కొంత సేపు మాట్లాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచాలని, తల్లిదండ్రుల నుంచి సెలవు చీటీ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. హ్యాండ్ బుక్ ప్రకారం బోధన చేయాలని, ప్రతి సబ్జెక్టులలో ప్రతి విద్యార్థికి బేసికల్ నాలెడ్జ్ ఉండాలన్నారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థుల విషయంలో ప్లానింగ్ ఉండాలని, సబ్జెక్టు వారీగా క్లబ్‌లు ఉండాలని, ప్రతిరోజు ప్రతి విద్యార్థితో వర్క్ చేయించాలని, హోం వర్క్ తప్పనిసరిగా చూడాలని, పదో తరగతి విద్యార్థులతో ప్రతిరోజు, ప్రతి సబ్జెక్టులో ఒక ప్రశ్న రాయించి చదివించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో శ్రీమన్నారాయణ ఉన్నారు. డీఈవో సూచనలు తప్పనిసరిగా పాటిస్తామని హెచ్‌ఎం జీవీవీ శ్రీనివాస్ అన్నారు. జె.శ్రీనివాసరావు, ఎం.వెంకటరమణ, బోసు బాబు, రాధ, పంపన సాయిబాబు, ఫణి రాజేష్, విశ్వనాథరాజు, రాజవర్ధిని, నాగబాబు, ఏసుబాబు, ఎం.శ్రీనివాసరావు, సునీల్ పాల్గొన్నారు.

వైసీపీకి జడ్పీటీసీల ఝలక్

ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు జనసేనలో చేరిక

జిల్లా పరిషత్‌లో పెరిగిన కూటమి బలం

7

వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఆగ్రహం

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak Kotak Mahindra Bank

నమోదిత కార్యాలయం: 27, BKC, C-27, G-బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై - 400051
శాఖ కార్యాలయం: కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, లీగల్ డిపార్ట్‌మెంట్, 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్ - 500082 కార్పొరేట్ ఐడెంటిటీ: L65110MH1985PLC038137, www.kotak.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం సహిత అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) 8(6) మరియు 9 (1) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటార్")కు తనఖాపెట్టబడినట్టి/ చార్జ్‌చేయబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్ అగు అధీకృత అధికారిచే 07.04.2025న వాస్తవిక స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించబడిన స్థిరాస్తులు రుణగ్రహీత మెసర్స్ శ్రీ సోమసాయి ఏజెన్సీస్ ప్రాతినిధ్యం వహించు శ్రీ Ch. A.R.K. వర్మ (రుణగ్రహీత), శ్రీ Ch. A.R.K. వర్మ (తనఖాదారు/ హామీదారు), Ms. Ch. లక్ష్మి (హామీదారు), Ms. Ch. వరహాలమ్మ (హామీదారు), Ms. Ch. గాయత్రి (హామీదారు) నుండి కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలు ఏప్రిల్ 1, 2024 నాటికి మొత్తం రూ.6,92,49,805.29పై. (ఆరు కోట్ల తొంభై రెండు లక్షల నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల ఐదు రూపాయల ఇరవైతొమ్మిది పైసలు మాత్రమే)తో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో పాటు చెల్లించే వరకు/ వసూలయ్యే వరకు అపరాధ వడ్డీ, కాంపౌండ్ వడ్డీని రికవరీ చేయడానికి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే", "ఏది అక్కడ ఉంటే అదే" మరియు "ఎటువంటి అవలంబన లేని" ప్రాతిపదికన 12.08.2025న ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీతకు, హామీదారు(ల)కు మరియు / లేదా తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. వేలం కొరకు ఉన్న స్థిరాస్తుల వివరాలు/ వివరణ, రిజర్వు ధర, బయానా మరియు వేలం షెడ్యూలు దిగువ పేర్కొనబడినవి:

తనఖాదారు పేరు	ఇ-వేలానికి తీసుకురాబడిన స్థిరాస్తి వివరాలు	ఆన్‌లైన్ బిడ్ దాఖలుకు చివరి తేదీ	ఇ-వేలం తేదీ & సమయం	రిజర్వు ధర (రూ.)	బయానా (EMD) (రూ.)
శ్రీ Ch. A.R.K. వర్మ	ఆంధ్రప్రదేశ్, తాడేపల్లిగూడెం, రైల్వే స్టేషన్ రోడ్డు వద్దగల 2097.49 చ.మీటర్లు లేదా 2508.67 చ.గజాల విస్తీర్ణం గల వాణిజ్య సైట్‌తో పాటు అందులోని భవనాలు యావత్తు.	సోమవారం 11.08.2025 సా.04:00 గం. వరకు	మంగళవారం 12.08.2025 (మ.01.00 గం. మ.2.00 గం. మధ్య)	20,85,00,000/- (ఇరవై కోట్ల ఎనభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	2,08,50,000/- (రెండు కోట్ల ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)

దిగువ సంతకందారు పూర్తి విచక్షణ మేరకు మరియు కాగోరు కొనుగోలుదారుల అభ్యర్థన మేరకు 05.08.2025న ఉ.10.00 గం. నుండి సా.4.00 గం. మధ్య తన అధీకృత ప్రతినిధి/ ఏజెంట్ ద్వారా సదరు ఆస్తిని తనిఖీ చేసుకోవడానికి ఏర్పాటు చేసుకోవచ్చును.

ముఖ్యమైన నియమ నిబంధనలు:

1) ఇ-వేలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వెబ్‌సైట్ https://www.bankeauctions.com/ ద్వారా 12.08.2025న మ.01.00 గం. నుండి మ.02.00 గం. వరకు ప్రతి 5 నిమిషాల వ్యవధి గల అపరిమిత విస్తరణలతో నిర్వహించబడును. 2) ఇ-వేలం గురించి వివరాల కోసం కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ - మొబైల్ +91-9948182222, ఇ-మెయిల్ ఐడి: andhra@c1india.com. 3) వేలం వివరాలు మరియు అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు కాగోరు బిడ్డర్లు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ https://www.kotak.com/en/bank-auctions.htmlను దర్శించవచ్చును. 4) వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు పోర్టల్ https://www.bankeauctions.com/ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది మరియు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనే బిడ్డర్లు సదరు నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. 5) బిడ్ మరియు ఇతర డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసే ముందు పోర్టల్ https://www.bankeauctions.com/ నుండి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను జనరేట్ చేసుకోవాలని ఆసక్తి గల బిడ్డర్లను అభ్యర్థించడమైనది. 6) సదరు బిడ్ ఫారమ్‌ను నిర్ణీత నమూనాలో నింపవలెను మరియు బిడ్డరు/ల కెవైసి డాక్యుమెంట్లతో పాటు దానిని ఆన్‌లైన్‌లో మాత్రమే పోర్టల్ https://www.bankeauctions.com/లో 11.08.2025న లేదా అలోగా సా.04.00 గం.వరకు దాఖలు చేయవలెను / అప్‌లోడ్ చేయవలెను మరియు తగిన విధంగా నింపిన మరియు సంతకం చేయబడిన బిడ్ డాక్యుమెంట్ల స్కాన్ చేసిన కాపీలను మరియు బిడ్డర్ల కెవైసి లను rameshkumar.h@kotak.comకు మెయిల్ ద్వారా పంపవలెను. 7) బిడ్డరు ఇ-మెయిల్ సబ్జెక్టును "For purchase of property in the matter of M/s Sri Soma Sai Agencies - Tadepalligudem" అని వ్రాయవలెను. 8) కాగోరు బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను జనరేట్ చేయడానికి మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియ మొదలగు వాటి కొరకు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి పైన తెలిపిన కాంటాక్ట్ నంబర్ల నుండి ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. 9) బయానాను RTGS/NEFT/FUND TRANSFER ద్వారా ఖాతా పేరు: Kotak Mahindra Bank Limited, ఖాతా నం.06410125272001, Kotak Mahindra Bank Limited, Nariman Point Branch, Mumbai, IFSC Code: KKBK0000958 జమకు 11.08.2025న లేదా అలోగా సా.04.00 గం.వరకు డిపాజిట్ చేయవలెను. సదరు RTGS/ NEFT/ FUND TRANSFER కాగోరు బిడ్డరు/ల ఖాతా/ల నుండి మాత్రమే చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్య కారణంగా బయానా డిపాజిట్ చేయడంలో మరియు /లేదా బిడ్ డాక్యుమెంట్లను నిర్ణీత సమయంలో దాఖలు చేయడంలో ఆలస్యమైతే అధీకృత అధికారి బిడ్ పాల్గొనడంలో మరియు ఇంటర్-సె బిడ్డింగ్ ప్రక్రియను గరిష్ఠం చేయడానికి తన స్వంత విచక్షణ మేరకు మరియు అతని సంతృప్తి మేరకు ఏ వ్యక్తికైనా ఏ విషయం వెల్లడి చేయకుండా షెడ్యూల్ కటాఫ్ సమయం తర్వాత అందిన బిడ్/లను అంగీకరించవచ్చును. బయానా మొత్తం డిపాజిట్ చేయకుండా దాఖలు చేయబడిన ఏదైనా బిడ్ ఆటోమేటిక్‌గా తిరస్కరించబడుతుంది. ప్రతిపాదిత బిడ్డర్‌చే డిపాజిట్ చేయబడిన బయానాకు ఎలాంటి వడ్డీ ఉండదు. 10) దాఖలు చేయబడే బిడ్ ధర రిజర్వుధరకు సమానంగా మరియు / లేదా ఎక్కువగా ఉండవలెను మరియు బిడ్డింగ్ ప్రక్రియ కాలంలో బిడ్లు దాఖలు చేసిన బిడ్డర్లు తమ తదుపరి ఆఫర్లను INR 1,00,000.00 (రూపాయలు ఒక లక్ష మాత్రమే) గుణాంకాలలో పెంచుకోవచ్చును. 11) ఇ-వేలం ప్రొసీడింగ్ ముగింపు సమయాలలో చివరి 5 నిమిషాలలో ఏదైనా బిడ్ వేయబడినట్లైతే, సదరు ముగింపు సమయం ఆటోమేటిక్‌గా మరియు తక్షణమే మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది. 12) గెలుపొందిన బిడ్డరు అత్యధిక బిడ్ మొత్తంలో 25%ను (ఇప్పటికే చెల్లించబడిన బయానా కలుపుకుని) ఇ-వేలం అమ్మకం కార్యవ్యవహారాలు ముగిసిన మీదట తక్షణమే లేదా పైన నిర్ణయించిన విధానంలో ఇ-వేలం రోజున వ్యాపారవేళలు ముగిసిన విషయంలో తదుపరి పని రోజున డిపాజిట్ చేయవలెను. 13) అత్యధిక బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను అట్టి గెలుపొందిన బిడ్డరుకు అమ్మకం నిర్ధారణ జరిపిన మీదట / అంగీకరించిన తేదీ నుండి 15 రోజుల్లోగా లేదా అధీకృత అధికారి ఏకైక విచక్షణ మేరకు మరియు SARFAESI చట్టం 2002 మరియు అందులో రూపొందించబడిన నియమాల క్రింద అట్టి పొడిగించిన వ్యవధిలోగా డిపాజిట్ చేయబలెను. 14) వేలం ధర మరియు ఇతర అనుషంగిక ఖర్చుల మొత్తాన్ని చెల్లించి, అమ్మకపు సర్టిఫికెట్ జారీ చేయబడే వరకు అత్యధిక బిడ్డరుకు ఆస్తులపై ఎటువంటి హక్కు మరియు యాజమాన్యం ఉండదు. అమ్మకం యొక్క ఇ-వేలం నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది మరియు ఆ మేరకు సెక్యూర్డు క్రెడిటార్ ద్వారా నిర్ధారణ జరుగుతుంది. 15) విజయవంతమైన బిడ్డర్ మొత్తం బిడ్ / వేలం మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో విఫలమైతే, విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తాన్ని జప్తు చేయబడుతుంది మరియు విఫలమైన బిడ్డరుకు ఆస్తులపై లేదా డిపాజిట్ చేసిన మొత్తాలపై ఎటువంటి క్లెయిమ్ కలిగి ఉండరు. వేలం ఆస్తికి సంబంధించి SARFAESI చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 హక్కులను అధీకృత అధికారి వినియోగించుకొనుటకు స్వేచ్ఛను కలిగి ఉంటారు. 16) పైన పేర్కొన్న విధంగా నిర్ణీత వ్యవధిలోపు పూర్తి అమ్మకం ప్రతిఫలం స్వీకరించబడిన మీదట, అధీకృత అధికారి అమ్మకు సర్టిఫికెట్ జారీ చేస్తారు, ఆ తర్వాత అమ్మకం పూర్తవుతుంది మరియు కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ఎటువంటి క్లెయిమ్‌లను స్వీకరించదు. 17) బిడ్ దాఖలు పేరుతోనే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. బిడ్‌లో పేర్కొన్న వ్యక్తులు కాకుండా మరే ఇతర వ్యక్తుల పేర్లను అమ్మకం సర్టిఫికెట్‌లో చేర్చడం/ప్రత్యామ్నాయం చేయాలనే అభ్యర్థనను అంగీకరించబడదు. 18) విజయవంతం కాని బిడ్డర్/ల బయానా మొత్తాన్ని కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ వారి ఖాతాల్లో RTGS / NEFT / FUND TRANSFER ద్వారా 10 (పది) పని రోజులలోగా మరియు ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి చెల్లించబడుతుంది. 19) ఎటువంటి కారణం చూపకుండానే బిడ్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా తెలిపిన ఇ-వేలం అమ్మకాన్ని వాయిదా వేయడానికి/ రద్దుచేయడానికి అధీకృత అధికారికి పూర్తి హక్కు కలిగి ఉన్నారు. 20) బిడ్ల దాఖలు తరువాత ఇ-వేలం అమ్మకాన్ని వాయిదా వేయబడిన/ రద్దుచేయబడిన సందర్భంలో, బిడ్డర్లు దాఖలు చేసిన బయానా వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది మరియు బిడ్లు తిరస్కరించబడిన సందర్భంలో, అధీకృత అధికారి ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తుల అమ్మకం కోసం బిడ్డర్లలో ఎవరైనా లేదా ఇతర పార్టీలతో చర్చలు జరపవచ్చు. 21) ఇ-వేలం అమ్మకంలో గెలుపొందిన బిడ్డరుగా బిడ్డరు ప్రకటించబడిన సందర్భంలో, మరియు అందుకు సంబంధించి తదుపరిగా, ఒకవేళ అమ్మకం సర్టిఫికెట్ జారీ దశ వరకు ఎప్పుడైనా ఏదేని కోర్టు/ ట్రిబ్యునల్ ద్వారా వేలం ప్రొసీడింగ్స్ నిలుపుదల చేయబడితే మరియు తదుపరి ప్రొసీడింగ్స్ నుండి బ్యాంకును నిరోధించడంతో పరిమితం కాకుండా స్వాధీనం చేసుకొనప్పుడు బిడ్డరు అతని/ ఆమె ద్వారా డిపాజిట్ చేయబడిన బయానా/ మొత్తం లేదా ఆస్తుల అమ్మకం కొరకు డిపాజిట్ చేయబడిన మొత్తంపై ఏదేని ప్రయోజనం క్లెయిమ్ చేయుటకు బిడ్డరు ఎటువంటి హక్కు కలిగియుండరు. ఎటువంటి వడ్డీ మరియు/ లేదా నష్టాలు మరియు/ లేదా క్లెయిమ్‌లు లేకుండా డిపాజిట్ చేయబడిన మొత్తం బ్యాంక్ సొంత విచక్షణతో తిరిగి ఇవ్వబడుతుంది, ఇందుకు సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వబడదు. 22) ఇందులో పైన తెలిపిన షెడ్యూలులో నిర్దేశపరిచిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ ఉత్తమ సమాచారం మేరకు ఇవ్వబడినవి, అయితే ఈ ప్రకటనలో ఏదేని తప్పుకు, తప్పుడు నివేదికకు లేదా వదిలి పెట్టినదానికి అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీ కాదు. 23) ఏదేని ఇతర తాకట్టు రుణభారాలు బ్యాంకుకు తెలియదు. వేలం వేయబడుతున్న ఆస్తికి సంబంధించి ఏదేని చార్జ్, తాకట్టు రుణభారాలు, లేదా ఏదేని ప్రభుత్వానికి లేదా ఎవరికైనా చెల్లించాల్సిన ఇతర బకాయిలకు అధీకృత అధికారి లేదా బ్యాంక్ జవాబుదారీ కాదు. కాగోరు బిడ్డరు చట్టబద్ధ బకాయిలు, ఆస్తి పన్నుల బకాయిలు, విద్యుత్ బకాయిలు వగైరా కలుపుకుని ఆస్తులపై తాకట్టు రుణభారాలకు సంబంధించి వారి సొంత విచారణలు చేసుకోవలెను. 24) రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంప్ సుంకం, పన్నులు వగైరా కలుపుకుని అన్ని చట్టబద్ధమైన బకాయిలు/ ఇతర బకాయిలు కొనుగోలుదారుడే భరించవలెను. 25) అన్ని ఔట్‌గోయింగ్ చార్జీలు అనగా మునిసిపల్ పన్నులు, నిర్వహణ/ సొసైటీ చార్జీలు, విద్యుత్ మరియు నీటి చార్జీలు మరియు ప్రస్తుత ప్రకటన క్రింద వేలం సహిత అమ్మకం కొరకు ఉంచిన ఆస్తులకు సంబంధించి బదిలీ చార్జీలు/ ఫీజులు కలుపుకుని ఏదేని ఇతర బకాయిలు గెలుపొందిన బిడ్డరు/ కొనుగోలుదారులు మాత్రమే భరించవలెను. 26) అన్ని ఇతర అనుషంగిక ఖర్చులు (ప్రస్తుత వేలం క్రింద ఆస్తుల సంరక్షణ కొరకు నిర్వహణా చార్జీలు లేదా సెక్యూరిటీ చార్జీలకే పరిమితం కాకుండా) అమ్మకం సర్టిఫికెట్ జారీ తేదీ నుండి అత్యధిక బిడ్డరు ద్వారా చెల్లించబడవలెను, వాటిని అమ్మకం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ లోగా బ్యాంకుకు పూర్తిగా ఇవ్వవలెను/ తిరిగి ఇవ్వవలెను. అయితే అధీకృత అధికారి సొంత విచక్షణ మేరకు, భవిష్యత్‌లో ఎటువంటి పూర్వస్థితి కలుగకుండా, మినహాయింపు కొరకు ఏదేని కొద్దిపాటి లేదా తగిన జాప్యానికి పరిశీలించబడవచ్చును. 27) ఆదాయపన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-IA ప్రకారం అమ్మకం ప్రొసీడ్స్‌లో 1% వంతున TDS వర్తింపు ఉంటుంది. ఒకవేళ అమ్మకం ప్రతిఫలం రూ.50,00,000.00 (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మరియు అపైగా అయితే, గెలుపొందిన బిడ్డరు/ కొనుగోలుదారులు Mr. Ch. A.R.K. VARMA, PAN No.ADMPC1630M పేరున 1% TDS ను తగ్గించుకుని డిపాజిట్ చేయవలెను. సంబంధిత ఆస్తుల అమ్మకం ధర నుండి అతనిచే ఇది చెల్లించబడవలెను మరియు ఆదాయపన్ను శాఖకు చెల్లించవలెను. అమ్మకం ధరలో మిగిలిన 99% మొత్తం బ్యాంక్‌కు చెల్లించవలెను. 28) ఫారం 16B, ఫారం 26QB మరియు సదరు TDS డిపాజిట్ రుజువు చలాన్ స్వీకరించబడిన తరువాతనే గెలుపొందిన బిడ్డరు/ కొనుగోలుదారు పేరుపై అమ్మకం సర్టిఫికెట్‌ను బ్యాంక్ జారీ చేస్తుంది. 29) ఇందులో తెలిపిన విధంగా నియమనిబంధనల ప్రకారం ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, అక్కడ ఏమున్నదో అది, ఏది అక్కడ ఉంటే అదే మరియు ఎటువంటి అవలంబన లేని ప్రాతిపదికన అమ్మకం నిర్వహించబడుతుంది. అయితే, నియమనిబంధనలలో దేనినైనా మార్పు చేయడానికి లేదా భిన్నంగా చేయడానికి పూర్తి విచక్షణాధికారం అధీకృత అధికారి కలిగియున్నారు. ఏదేని తాకట్టు రుణభారాలకు సంబంధించి వారి సొంత విచారణలు చేసుకోవలసిందిగా బిడ్డర్లు సూచించబడుతున్నారు. సంబంధిత ఆస్తులకు సంబంధించి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో, మరియు రెవెన్యూ రికార్డుల్లో మరియు మునిసిపల్ రికార్డుల్లో మరియు ఏదేని పరిపాలనా ప్రభుత్వ రికార్డుల్లో పరిశోధించవలెను మరియు సంబంధిత ఆస్తులకు బిడ్ దాఖలు చేసే ముందు ఆస్తి వివరణ, స్థితి, ఏదేని తాకట్టు రుణభారాలు, లీన్, చార్జ్, చట్టబద్ధమైన బకాయిలు వగైరా స్వభావానికి సంబంధించి వారు సంతృప్తి చెంది ఉండవలెను. 30) బ్యాంకుకు అంగీకరించబడే విధంగా తమచే అయిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియుమ ఖర్చులతో సహా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయిలను లేదా పాక్షిక మొత్తాన్ని రుణగ్రహీత/ హామీదారు(లు)/ తనఖాదారుల తరఫున అమ్మకం కోసం నిర్ణయించబడిన తేదీన లేదా అలోగా ఏ సమయంలోనైనా చెల్లిస్తే, అమ్మకం రద్దు చేయబడుతుంది. ఎటువంటి కారణాలు లేకుండా ఏ సమయంలోనైనా వేలం నియమాలను మార్పు చేయుటకు లేదా అంగీకార యోగ్యం కానిచో వేలాన్ని వాయిదా వేయుటకు/ రద్దు చేయుటకు/ నిలుపుదల చేయుటకు/ ఆపుటకు లేదా ఏదేని లేదా అన్ని బిడ్లను అంగీకరించుటకు అధీకృత అధికారి హక్కు కలిగియున్నారు మరియు ఇందుకు సంబంధించి తన నిర్ణయమే తుదిగా ఉంటుంది. 31) బిడ్డర్లు అమ్మకం నియమనిబంధనలను బాగుగా చదివి అర్థం చేసుకున్నారని భావించబడును మరియు సదరు నిబంధనలకు కట్టుబడి ఉండవలెను. బిడ్డర్లు తగువిధంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ, విద్యుత్ బ్యాకప్ వగైరాకు సంబంధించి రూఢీ చేసుకోవలెను. ఇ-వేలం ప్రొసీడింగ్స్‌కు ప్రభావితం చూపే విధంగా విద్యుత్ వైఫల్యం, సాంకేతిక కారణాలు లేదా కారణాలు/ అంతరాయానికి, ఇంటర్నెట్ వైఫల్యం కారణంగా ఏదేని అంతరాయానికి బ్యాంక్ బాధ్యత వహించదు. 32) విక్రయించబడే ఆస్తులకు సంబంధించి ఎవరేని వ్యక్తి నుండి ఏదేని క్లెయిమ్‌లకు కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ లేదా దీని ఉద్యోగులు బాధ్యత వహించరు. ప్రస్తుత ప్రకటన బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ అనగా www.kotak.com లో కూడా అప్‌లోడ్ చేయబడినది మరియు ఆసక్తిగల పార్టీలు దానిని దర్శించవచ్చును. తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: శ్రీ రమేష్‌కుమార్ (మొబైల్ నం. +91-8886112124) / శ్రీ శశికాంత్ (మొబైల్ నం.+91-7989925473

ప్రదేశం: తాడేపల్లిగూడెం
తేది: 10.07.2025

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరఫున
సం/- అధీకృత అధికారి



నన్నయ వీసీ ప్రసన్నశ్రీని సత్కరిస్తున్న వర్సిటీ ప్రొఫెసర్లు

మానవ జీవితంలో కెమిస్ట్రీ కీలకం

నన్నయ్య విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ ప్రసన్నశ్రీ

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని రసాయనశాస్త్రం శాసించే స్థాయికి ఎదిగిందని ఆచార్య నన్నయ్య విశ్వ విద్యాలయ వీసీ ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని ఆదికవి నన్నయ్య క్యాంపస్‌లో బుధవారం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభించారు.వీసీ మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి తరువాత ఆరోగ్య వ్యవస్థ సంస్కరణలో అద్భుత పురోగతి సాధించామని మానవ జీవితంలో కెమిస్ట్రీ, ఫార్మసీ పాత్ర ఎంతో కీలమైనదన్నారు. జన్యుచికిత్స వైద్యం అనేక ఆవిష్కరణల వైపు ప్రభుత్వం మళ్లిందన్నారు. ఫార్మా రంగం ఇటీవల ఎంతో విస్తరించిందన్నారు. ఆర్గానిక్, అనలిటికల్ కెమిస్ట్రీ పరిశోధనలకు ఎల్లప్పుడూ అవకాశం ఉంద న్నారు.

అమెరికా యూనివర్శిటీ ప్రొఫెసర్ కేవి రామానుజాచారి మాట్లాడుతూ ఓవర్ వ్యూఆఫ్ మెడిసినల్, ఇనార్గానిక్ కెమిస్ట్రీ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. చైనా నుంచి వచ్చిన చీఫ్ సైంటిస్ట్, యాంటీ క్యాన్సర్ బయోసైన్స్ డాక్టర్ ఎన్.నాగన్న కెమిస్ట్రీ విభాగంలో పలు అంశాలపై చర్చించారు. ఉపకులపతి డాక్టర్ ప్రసన్నశ్రీని సత్కరించారు. ప్రిన్సిపాల్ అశోక్, వీఎస్ఏ యూనివర్శిటీ ప్రొఫెసర్ రొహవాన్, సెమినార్ చైర్మన్ కేవి రామానుజాచారి, డైరెక్టర్ ఆచార్య జగన్మోహన రెడ్డి, కన్వీనర్ డాక్టర్ కే.దీప్తి, డాక్టర్ టీవి రామ్మోహన్, ఎన్ఐటీ వరంగల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.



పశుపోషణ వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన వర్శిటీలో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా రైతులకు అవగాహన సదస్సులో మాట్లాడారు. గేదెల పరిశోధనా శాల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం 75 శాతం పశుగ్రాస విత్తనాలు అందించడమే కాకుండా నూరుశాతం రాయితీతో అభివృద్ధి చేసేదిశగా వెళ్తున్నామన్నారు. రైతులు అమ్మే పాలకు మంచి ధర వచ్చేలా అవకాశం కల్పిస్తామన్నారు. రైతు లకు విత్తనాలు అందించారు. బీజేపీ నియో జకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజి, బఫెలో రీసెర్చ్ సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ ఆనంద్ కుమార్, వెటర్నరీ జేడీ మురళీకృష్ణ, డీడీ ఎలికే సుధాకర్, సహాయ సంచాలకులు విజయ్ కుమార్, వైద్యులు మహేష్, సునీల్, పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, పాలూరి వెంకటేశ్వరరావు, పశుమర్తి రామ్‌లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే నూతన ఆవిష్కరణలు చేపట్టాలి


మాట్లాడుతున్న ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ రమణారావు

తాడేపల్లిగూడెం అర్బన్, జూలై 9 (ఆంధ్ర జ్యోతి) : దేశ చరిత్రలో నిలిచిపోయే నూతన ఆవిష్కరణలను చేపట్టాలని ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు. నిట్ లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీ తదితర అంశాలపై రెండు వారాలుగా ఆన్‌లైన్‌లో జరుగుతున్న ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. కార్యక్రమానికి బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ సుదర్శన్ దీప అధ్యక్షత వహించగా డాక్టర్ రమణారావు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతల సహాయంతో నాణ్యమైన పరిశోధనలు చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఆచార్యులదేనన్నారు. మద్రాస్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.పుష్ప వనం, ఐఐటీ ప్రొఫెసర్‌లు డాక్టర్ సంజయ్‌ఘోష్, డాక్టర్ పీ.కార్తిక్ సుబ్రహ్మణ్యం ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ బయో ప్రొసెసింగ్, కంప్యూటేషనల్ టెక్నాలజీ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పీ.దినేష్‌శంకర్‌రెడ్డి, ఆచా ర్యులు డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ నిషా అమర్ నాథ్ జోనియా, డాక్టర్ శారదా ప్రసన్న మాలిక్ తదితరులు పాల్గొన్నారు.


గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ధర్నా చేస్తున్న రైతులు, గ్రామస్తులు

కాంట్రాక్టర్లు మోసం చేసి రోడ్డు వేయలేదని ధర్నా

చింతలపూడి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుపై వెంకటాపురం వద్ద శెట్టి వారిగూడెం, వెంకటాపురం రైతులు, గ్రామస్తులు రోడ్డు వేస్తామని కాంట్రాక్టర్లు హామీ ఇచ్చి మోసం చేశారంటూ బుధవారం ధర్నా చేశారు. రైతులు ఆది జగన్, ధర్మారావు, ఉపేంద్ర మాట్లాడుతూ తమ గ్రామంపై హైవే రోడ్డు వేస్తున్నప్పుడు తమ పొలాల్లో ఉన్న దారిని ధ్వంసం చేశారని, వందేళ్ళుగా శెట్టివారి గూడెం, వెంకటాపురం వెళ్ళే రోడ్డు కూడా పోయిందని అప్పట్లో రైతులు అడిగితే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రోడ్డు నిర్మాణం పూర్తి కావస్తున్నా రోడ్డు వేయడం లేదని, పలి తంగా పొలాల్లోకి వెళ్లాలంటే దారీ తెన్ను లేదని, వారు వేసిన వంతెన కింద నుంచి పామాయిల్ లోడు లారీ కూడా వెళ్ళదని తమకు న్యాయం చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సాయంత్రం వరకు ఎస్ఐ సతీష్‌కుమార్, రోడ్డు కాంట్రాక్టు తాలూకు ప్రతినిధులు వచ్చి ధర్నా విరమించుకోవాలని కోరారు. అయితే రైతులు, గ్రామస్తులు ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు తాము ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. రాత్రి 10 గంటల వరకు చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

ఆడమిల్లి వద్ద కుంగిన బ్రిడ్జి.. రాకపోకలు కట్

ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయడంలో అధికారుల వైఫల్యం

ఏలూరు క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల వైఫల్యంతో ఆ రోడ్డు వెంబడి వెళ్ళే వారంతా నరక యాతన పడుతున్నారు. ఏలూరు-జంగా రెడ్డి గూడెం రోడ్డు ఎక్కడ బడితే అక్కడ గోతులు ఏర్ప డ్డాయి. ముఖ్యంగా ఆడమిల్లి వద్ద నాగుల చెరువు నుంచి వెళ్ళే పంటకాల్వకు ఆ గ్రామం వద్ద చిన్న బ్రిడ్జి ఉంది. బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి. ఇది పాడైపోయి ఆరేళ్ళు అవుతున్నా అధికారులు కొద్దిపాటి మరమ్మతులు కూడా చేయలేదు. అటుగా నిత్యం ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రయాణిస్తున్నప్పటికి తమకు ఏమి కనపడనట్లుగానే వ్యవహారం చడంతో ఆ బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. ఒక మాదిరి వర్షం వచ్చిందంటేనే అక్కడ రోడ్డుపై నీరు పొంగి పొర్లుతూ రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి తొలగించి ఎతైన బ్రిడ్జిని కట్టాలని నిపుణులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారుఅక్కడ రెండురోజుల క్రితం రోడ్డు మధ్యభాగంలో రెండు రంధ్రాలు పడి కుంగింది. దీంతో ద్విచక్ర వాహనాలు మినహా ఎలాంటి వాహనాలకు అనుమతి లేదు. ఇప్పుడు జంగారెడ్డిగూడెం నుంచి వచ్చేటప్పుడు కామవరపుకోట దాటిన తరువాత వడ్లపల్లి నుంచి ద్వారకాతిరుమల, వెంకటకృష్ణాపురం మీదుగా ఆడమిల్లి తిరిగి వెళ్ళాలి. ఏలూరు నుంచి వెళ్ళేటప్పుడు కూడా ఇదే పరిస్థితి. అదనంగా పది కిలోమీటర్ల వరకూ రావడమే కాకుండా సింగిల్ రోడ్డులోనే ఇరువైపులా వాహనాలు రాకపోకలు కొనసాగడం ఇబ్బందికరంగా మారింది . బ్రిడ్జి కుంగిపోయి మూడు రోజులు అయినా రాకపోకలు నిలిపారే తప్ప ప్రత్యామ్నాయంగా సిమెంటు తూరలను పెట్టి ఆ పక్కనే దారిని ఏర్పాటు చేయకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ఏలూరు -జంగారెడ్డిగూడెం రోడ్డులో బ్రిడ్జి కుంగిపోవడంతో మూసివేసిన రహదారి

గురువుకి వందనం

నేడు గురు పౌర్ణమి



ద్వారకాతిరుమల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మనిషి పుట్టిన నాటి నుంచి మరణించేవరకూ ప్రతీక్షణం ఏదో ఓ కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతడు నేర్చుకునే ప్రతీ అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాగి ఉంటాడు. సనాతన ధర్మం పాటించే భారతీయులకు గురుపౌర్ణమి ఓ ముఖ్యమైన పండుగ. ఈసారి గురుపౌర్ణమి గురువారం రోజున రావడం ఓ విశేషం. గురుపౌర్ణమి ప్రతీ ఏటా ఆషాడమాసంలో శుక్లపక్ష పౌర్ణమి నాడు వస్తుంది. దీనిని వ్యాస పౌర్ణమి అనికూడా అంటారు. సాక్షాత్తు భగవంతుని స్వరూపమే వేదవ్యాసుడు. వేదాలను విభజించి పురాణ ఇతి హాసాలను అందించిన మహానుభావుడు ఆయన. గురుపౌర్ణమి రోజున వేదవ్యాసుడు, విష్ణుమూర్తి, లక్ష్మీదేవిలను ఆరాధించడం మంచిదని చెబుతారు. ఈ పవిత్రమైన రోజున తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను సైతం పూజించి వారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీ. హిందూమతంలో గురువును భగవంతునికి భక్తునికి అనుసంధాన కర్తగా భావిస్తారు. మనలోని సామర్థ్యాన్ని గుర్తించి... మనల్ని మరింత మెరుగుపరచి మనలో జ్ఞాన జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించేవారే గురువులు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం నవ గ్రహాలలో గురువు అంటే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపుడు. మనకు మంచి చెడు చెప్పేది గురువులే. వ్యాసుని మార్గాన్ని సనాతన వైదిక సంస్కృతిలో ఉన్న వారిని మాత్రమే అంటే వ్యాసపరంపరలో ఉన్నవారిని మనం గురు స్వరూపులుగా ఆరాధన చేస్తుంటాం. అలాంటి గురువులను ఆరాధించడం కోసమే గురుపౌర్ణమి తిథిని నిర్ణయించారు. గురులో 'గు' అంటే అంధకారం లేదా అజ్ఞానం.. 'రు' అంటే తొలగించుట అని అర్థం. ఎవరైతే వేదాలను తిరస్కరిస్తారో, ఎవరైతే శాస్త్రాలను వద్దంటారో...వ్యాస పరంపరను గౌరవించరో అటువంటి వారు గురువులు కాదని పండితులు చెబుతున్నారు. జ్ఞానాన్ని మనకి సంపూర్తిగా అందించేవారే గురువులుగా చెబుతారు.

గురుపౌర్ణమిని ఎందుకు జరుపుతారు

ఆదియోగి, ఆదిగురువైన మహాశివుడు ఆషాఢ పౌర్ణమి నాడు సప్తమహర్షులకు జ్ఞానబోధన చేశాడని శివపురాణం చెబుతోంది. ఆషాఢ పౌర్ణమి నాడు దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞానబోధ చేసిన రోజు అని దత్తచరిత్ర చెబుతోంది. వ్యాసమహర్షి ఈ రోజున సత్యవతి శంతనులకు జన్మించాడని కొన్ని సంవత్సరాల అనంతరం ఆయన ఇదే రోజున వేదాలను రుక్, యజుర్, సామ, అధర్వణ వేదాలుగా విభజించినట్లు ప్రతీతి. వ్యాస భగవానుడిని మానవాళి మొత్తానికి గురువుగా భావిస్తారు. ఎందుకంటే ఆయన వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో సంకలనం చేశారు. అందుకే ఆయనను వేదవ్యాసుడంటారు. పంచమవేదంగా పిలిచే మహా భారతాన్ని ఆయన రచించారు. అందుకే ఆయన పుట్టిన రోజును గురు పౌర్ణమి లేదా వ్యాసపౌర్ణమి అని అంటారు. మన భారతీయ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదే... ఆరోజు గురువును పూజించడం వల్ల తమకు కష్టాల నుంచి విముక్తి లభించి ప్రతీ రంగంలోనూ విజయం సాధిస్తామని ఉన్నత స్థానాలకు చేరుకుంటామని విశ్వాసం.

శక్తివంతమైన యోగం

హిందువులు ఈ గురుపౌర్ణమి నాడు సాయిబాబాను ఎక్కువగా ఆరాధిస్తారు. ఈ రోజున బాబా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. ఈ ఏడాది గురుపౌర్ణమి జూలై 10 గురువారం నాడు రావడం విశేషం. అదే రోజు శక్తివంతమైన ఇంద్రయోగం ఏర్పడుతుందట. ఈ యోగసమయంలో మనం ఏ శుభకార్యం చేపట్టినా విజయవంతమవుతుందని జ్యోతిష్యులు చెబుతున్నారు. అలాగే దక్షిణామూర్తి ఆరాధన, దత్తాత్రేయ ఆరాధన చేయడం మంచిదంటారు. గురువులైన సాయిబాబా, దక్షిణామూర్తి, విఖనస మహర్షి తదితరుల ఫొటోలను శుభ్రపరచుకుని చందనం మాలవేయాలి. కొమ్ముశెనగలు తీసుకుని నానబెట్టి దండలా చేసి ఈ మాలను గురువులకు వెయ్యాలి. దీనివల్ల గురు బలం పెరుగుతుంది. గురుదేవతల పూజల తర్వాత జన్మ నిచ్చిన తల్లితండ్రులతో పాటు మనకు చదువులు చెప్పిన గురువులను సైతం పూజించి ఆశీస్సులు పొందాలి. ఈరోజున కొందరు సత్యన్నారాయణస్వామి వ్రతాన్ని నిర్వహిస్తుంటారు. ఈరోజు గురు పూజోత్సవం జరిపి గురువులకు కానుకలు సమర్పించి వారిని సత్కరించి ఆశీర్వాదం తీసుకుంటే మంచిది.

గురుపౌర్ణమి శుభముహూర్తం ఇదే

బ్రహ్మ ముహూర్తం : ఉదయం 4 గంటల నుంచి 4.50 వరకు
అభిజిత్ ముహూర్తం : ఉదయం 11-59 నుంచి 12.54 వరకు
విజయ ముహూర్తం: మధ్యాహ్నం 12.45 నుంచి 3.40 వరకు

ఎంత నిర్లక్ష్యం !

మెగా పీటీఎంను గిన్నిస్‌కు చేరువ చేసే ఏర్పాట్లలో తీవ్రజాప్యం

సమగ్ర శిక్షలో కొరవడిన సమన్వయం

ఎట్టకేలకు బుధవారం రాత్రి విట్నెస్ ఆఫీసర్ల రిజిస్ట్రేషన్లు పూర్తి

ఏలూరు అర్బన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి ప్రగతే ప్రధాన లక్ష్యంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహిస్తోన్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ (పీటీఎం 2.0) ను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాల్సిన సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు వర్గాల్లో లుకలుకలు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా పీటీఎంను నూరుశాతం విజయవంతం చేయడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌ను సాధించడానికి జిల్లాలో తనవంతు బాధ్యతను పూర్తిచేయడంలో సమగ్రశిక్షలో ఒకరిద్దరు మినహా కీలకమైన అధికారులు సహాయ నిరాకరణ ధోరణితో వ్యవహరించినట్టు తెలిసింది. ఆ మేరకు పీటీఎం కార్యక్రమాలు జరిగినట్టుగా విద్యాశాఖేతర అధికారులు /ఉద్యోగులు ఆయా పాఠశాలలకు హాజరై, పర్యవేక్షించడం ద్వారా వీడియోలను తీసి పంపితే, వాటిని గిన్నిస్ రికార్డ్స్ ప్రతినిధులు పరిశీలించి సంతృప్తి చెందితేనే వరల్డ్ రికార్డును ఇస్తారు. ఈ నిబంధన రీత్యా సమగ్రశిక్ష ఉన్నతాధికారులు జారీచేసిన ఉత్తర్వుల మేరకు అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం కార్యక్రమాల పర్యవేక్షణ, నిర్ధారణలకు విద్యాశాఖేతర అధికారులను విట్నెస్ అధికారులు /నోడల్ అధికారులుగా నియమించి, వారి ఎంప్లాయి ఐడీ, ఆధార్ నెంబరు, సీఎఫ్ఎంఎస్ వివరాలతో రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించింది. జిల్లాస్థాయిలో ఈ విట్నెస్ అధికారుల రిజిస్ట్రేషన్లను నూరుశాతం జరిగేలా చూసే బాధ్యతలను సమగ్రశిక్ష జిల్లా అధికారులకు అప్పగించింది. ఆ మేరకు పీటీఎం కార్యక్రమాలన్నింటినీ జిల్లా స్థాయిలో పర్యవేక్షించాల్సిన సమగ్ర శిక్షలోని ఒక సెక్టోరల్ ఆఫీసర్ కొద్దిరోజులుగా ముఖం చాటేస్తున్నట్టు కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. ఎంఈవో బాధ్యతల్లో వున్న ఆయనకు సమగ్ర శిక్షలో ఇన్‌చార్జి బాధ్యతలను కొన్నేళ్ల క్రితమే అప్పగించగా, కేవలం ప్రభుత్వమిచ్చే కారును వినియోగించుకోవడం మినహా, ఎస్ఎస్ఏలో విధులు నిర్వర్తించిన సందర్భాలు వేళ్లపై లెక్క పెట్టవచ్చునని చెబుతున్నారు.

ఇక తాజాగా అతి పెద్ద కార్యక్రమంగా గురువారం నిర్వహిస్తోన్న మెగా పీటీఎంలో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం జిల్లాలోని 2256 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులులేని 93 క్లోజ్డ్ స్కూల్స్ మినహా మిగతావాటన్నింటికీ విట్నెస్ అధికారుల రిజిస్ట్రేషన్‌ను పూర్తిచేయడానికి బుధ వారం రాత్రి అయింది. వాస్తవానికి ఈ విట్నెస్ /నోడల్ ఆఫీసర్ల రిజిస్ట్రేషన్లు గత శనివారమే పూర్తి కావాల్సి ఉంది. మరోవైపు పాఠశాలల ప్రాంగణాల్లో నాటాల్సిన మొక్కలు సమకూ ర్చుకోవడం, వాటిని పాఠశాలలకు చేర్చడం, తదితర కార్యకలాపాల్లోను సమగ్రశిక్షలో సమ న్వయం లోపించిందని తెలుస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో కీలకమైన సెక్టోరల్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో డీఈవో అన్నీ తానై వ్యవహరించాల్సి వస్తోందని చెబుతున్నారు.


గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ , రిటైర్డ్ జిల్లా విద్యాశాఖాధికారి వెంకట రమణ

రెడ్‌క్రాస్‌కు అవార్డుల పంట

ఉత్తమ జిల్లాగా పశ్చిమకు అవార్డుతో పాటు ముగ్గురు అధికారులకు మెడల్స్

భీమవరం టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం-2025 బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, రాష్ట్ర రెడ్‌క్రాస్ అధ్యక్షుడు ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై-2022-23 సంవత్సరానికి ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ- 2022-23 సంవత్సరానికి ఉత్తమ జిల్లా అవార్డును జిల్లా చైర్మన్ డాక్టర్ భద్రిరాజు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రెడ్‌క్రాస్ నిధుల సేకరణలో విశేష కృషి చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ, ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, రిటైర్డు జిల్లా విద్యా అధికారి ఆర్‌వీ రమణలను గవర్నర్ ప్రత్యేకంగా మెడల్స్‌తో సత్కరించారు. పశ్చిమ గోదావరి రెడ్‌క్రాస్ ఈ ఏడాది పలు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుంది. 2025 మేలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా సేవల్లో విశిష్ట పాత్ర పోషించినందుకు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి గవర్నర్ గోల్డ్‌మెడల్ లభించింది. 2025 జూన్‌లో తణుకు బ్లడ్ సెంటర్‌కు ఉత్తమ బ్లడ్ సెంటర్ అవార్డు లభించింది. తాజాగా ఉత్తమ జిల్లా అవార్డు కూడా అందుకోవడం గర్వకారణం. కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు నాగరాణి జిల్లా రెడ్ క్రాస్‌టీం, అవార్డు పొందిన అధికారులకు అభినందనలు తెలిపారు.

పాఠశాలల్లో బోధన-రచ్చపై ఆర్జేడీ విచారణ

ఏలూరు అర్బన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు బోధించాల్సిన మాధ్యమాలపై కొన్ని రోజులుగా రచ్చ జరుగుతున్న ఏలూరు మౌలానా అబుల్‌కలాం అజాద్ (మాకా) మున్సిపల్ ఉర్దూ హైస్కూలు, తూర్పువీధి ఉర్దూ హైస్కూలు విషయంలో బుధవారం పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (కాకినాడ ఆర్జేడీ) జి.నాగమణి ఏలూరు డీఈవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు. మాధ్యమాల విషయంలో రెండుగా చీలిపోయిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు, రెండు పాఠశాలల టీచర్లతో వేర్వేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. టీచర్లు తెలుగు మాధ్యమంలో చదివినప్పటికీ విద్యార్థులకు బోధన మాత్రం ప్రభుత్వ నిబంధనల మేరకు తీసుకున్న నిర్ణయం ప్రకారం జరగాల్సిందేనని, ఎవరికీ సడలింపులు ఉండబోవని ఆర్జేడీ స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, పాఠశాలల పునర్వ్యవస్థీకరణ మేరకు ఇటీవల జరిగిన బదిలీల కౌన్సెలింగ్‌లో నూతన స్థానాలు పొందిన ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు మార్చే ప్రసక్తే లేదన్నారు. విద్యార్థులకు బోధించే మాధ్యమాలను నిర్ణయించాల్సింది టీచర్లు కాదని, ప్రభుత్వానికే సర్వాధికారాలుంటాయని స్పష్టం చేశారు. ఆర్జేడీ విచారణకు హాజరైన టీచర్లలో కొందరు తాము ఉర్దూ లేదా ఇంగ్లీషు మీడియంలలో బోధించడానికి అభ్యంతరం చెప్పబోమని లిఖితపూర్వకంగా అంగీకారాన్ని అధికారులకు అందజేయగా, మరికొందరు తాము ఆంగ్ల మాధ్యమంలో బోధించేది లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. అయితే ఈ అభిప్రాయాలను ఆర్జేడీవద్ద చెప్పిన టీచర్ల వివరాలు తెలియరాలేదు. ఇదిలా ఉండగా విద్యార్థులకు బోధించాల్సిన మాధ్యమం విషయంలో రచ్చ చేస్తున్న టీచర్లకు మరో అవకాశమిచ్చి, అప్పటికీ పద్ధతిని మార్చుకోకపోతే పొరుగున వున్న మరో డివిజన్‌లోని పాఠశాలలకు తాత్కాలికంగా పని సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్‌మెంట్)పై పంపడం ద్వారా పరిస్థితిని చక్కదిద్దే చర్యలను పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంతవరకు అధికారిక నిర్ణయమేదీ తీసుకోలేదు. మొత్తంమీద గురువారం జరుగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ముగిసిన తర్వాత ఈ సమస్య పరిష్కారానికి తుదిచర్యలు తీసుకునే అవకాశం ఉంది.



వాసవీ మాతకు 102 చిలకల మాల

పెనుగొండ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) 102 గోత్రాలకు సూచికగా వాసవీ మాత వాహనమైన చిలుకను మాలపై 102 చిలుకలుగా తీర్చి దిద్దినట్లు ట్రస్టు అధ్య క్షుడు డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. వాసవీ టెంపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాసవీ శాంతి ధామ్‌లో పూజలందుకుంటున్న వాసవీ మాతకు ఉమా రాజులు బుధవారం మాలను సమర్పించారు.

బర్డ్‌ఫ్లూ సాయం కోసం ప్రతిపాదనలు పంపాం

తణుకు, జూలై9 (ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ సాయమేది? అనే శీర్షికకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. కె.మురళీకృష్ణ స్పందించారు. బుధవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వేల్పూరు గ్రామంలో బర్డ్ ఫ్లూ సోకి కోళ్ళ ఫారాములో చనిపోయిన కోళ్ళకు, పాడైన గుడ్లకు, మేతకు సంబంధించి జరిగిన నష్టం అంచనా వేసి 58 లక్షల 53 వేల 006 రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోషకాల గని..



మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

వర్షాకాలం వీటికి భలే డిమాండ్

జోరందుకున్న విక్రయాలు

ఈ సీజన్‌లో చిరు వ్యాపారులకు జీవనోపాధి

గణపవరం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): చిటపట చినుకులు పడుతుంటే.. చింతబొగ్గుల నిప్పులపై కాల్చిన మొక్కజొన్న పొత్తులు తింటే ఆ టేస్టే వేరు.. ఆ ఆనందమే వేరు.. తక్కువ ఖర్చుతో అధిక ఆరోగ్యం అందించే మొక్కజొన్న పొత్తు ఈ సీజన్‌లో ఎక్కువగా లభిస్తుంది. చిరు వ్యాపారులు తోపుడు బళ్ల పైన, చెట్ల కింద, రహదారుల వెంబడి కూడా ఈ మొక్కజొన్న పొత్తులు అమ్ముతూ పొట్టపోసుకుంటున్నారు. గత సీజన్‌తో పోల్చుకుంటే ఈ ఏడాది ధర పెరిగింది.


గణపవరంలో పొత్తులు విక్రయిస్తున్న వ్యాపారి

వర్షాలు ప్రారంభం కావడంతో వీధుల్లో, రహదారుల వెంబడి మొక్కజొన్న కండెలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఏ మాత్రం చల్లగా ఉన్న వేడివేడిగా మొక్కజొన్న కోసం జనం ఎగబడుతున్నారు. రుచితో పాటు పోషకాలు, ఖనిజాలు విటమిన్లు అధికమే. ఈ ఏడాది హోల్‌సేల్‌లో ధర ఎక్కువగా ఉండటం, బొగ్గుల ధరలు పెరగటం కాస్త ఇబ్బందిగా ఉందని వ్యాపారులు చెబుతున్నారు. గత ఏడాది ఒకటి రూ. 10లకు విక్రయించగా ఈ ఏడాది కొన్ని ప్రాంతాల్లో సైజును బట్టి రూ.20 విక్రయిస్తున్నారు. హోల్‌సేల్‌గా కాల్చని పొత్తు రూ.14 నుంచి 15 వరకు అమ్ముతున్నారు. దుద్దుకూరు, రాజమహేంద్రవరం, సిద్ధాంతం, దొమ్మేరు ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి విక్రయిస్తుంటారు.

ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

బరువు తక్కువగా ఉండి బాధపడుతున్నవారికి మొక్కజొన్న పొత్తు తింటే మంచి ఫలితం కనిపిస్తుంది. కొంతకాలం పాటు వీటిని తింటే నీరసం తగ్గటం, బరువు పెరగటానికి దోహద పడతాయి. ముఖ్యంగా పోలిక్ యాసిడ్ గర్భిణులకు దివ్య ఔషధంగా ఉంటుంది. రక్తహీనతకు చెక్ పెడుతుంది. విటమిన్ బీ12 అధికంగా ఉంటుంది. మెదడుకు గ్లూకోజ్ అందించే విటమిన్ యాంటీ ఆక్సిడెంట్, విటమిన్ ఏ ఉంటుంది. ఎసిడిటీ, కొలెస్ట్రాల్, శరీరంలో చెడు వ్యర్థాలను నిర్మూలిస్తుందని, కిడ్నీ, క్యాన్సర్ సమస్యలను ఎదుర్కొంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు మొక్క జొన్న నుంచి అందుతాయి. వీటిలో ఉండే బీటా కెరోటీన్ శరీరంలో చేరాక ఏ విటమిన్‌గా మారుతుంది. ఈ పోషకం కంటి చూపును మెరుగుపరుస్తుంది.

వ్యాధులను దరి చేరనివ్వదు



మొక్కజొన్న వ్యాధులను దరి చేరనివ్వదు. పీచుపదార్థం పుష్కలంగా ఉంటుంది. ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. అజీర్తి నివారించి మలబద్ధక సమస్యను నివారిస్తుంది. పేగు క్యాన్సర్ దరి చేరనివ్వదు. మినరల్స్, మెగ్నీషియం, ఐరెన్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు, విటమిన్లు, మొక్కజొన్నలో ఉండే కార్బోహైడ్రేట్లు రోగ నిరోధక శక్తిని అందిస్తాయి. ఎముకలను బలోపేతం చేస్తాయి. మొక్కజొన్న చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చక్కటి రుచి ఆరోగ్యం, మేలు కలయికే మొక్కజొన్న పొత్తు.

-ఓంకార్‌నాథ్, ప్రభుత్వ వైద్యాధికారి, గణపవరం


పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ జడ్పీటీసీలు

వైసీపీకి ఝలక్

- జనసేనలో పూర్వ పశ్చిమ నుంచి నలుగురు జడ్పీటీసీలు చేరిక
- జిల్లా పరిషత్‌లో పెరిగిన కూటమి బలం

భీమవరం/తాడేపల్లిగూడెం రూరల్/అత్తిలి/జంగారెడ్డిగూడెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్‌లో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. పూర్వ పశ్చిమగోదావరి నుంచి ఆ పార్టీకి చెందిన నలుగురు జడ్పీటీసీలు జనసేనలో చేరిపోయారు. తాడేపల్లిగూడెం రూరల్ నుంచి ముత్యాల ఆంజనేయులు, జంగారెడ్డిగూడెం నుంచి పోలినాటి శ్రీనివాసరావు, పెరవలికి చెందిన కొమ్మిశెట్టి రామాంజనేయులు, అత్తిలి నుంచి అడ్డాల జానకి విజయవాడలోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీలో చేరగా అధినేత పవన్ కల్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పావులు కదిపారు. వైసీపీ జడ్పీటీసీలను జనసేనలో కలిసేలా వారు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దీనివల్ల జిల్లా పరిషత్‌లో కూటమికి బలం పెరిగి నట్టయ్యింది. గతంలోనే జడ్పీ చైర్‌పర్సన్ తెలుగుదేశంలో చేరారు. చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటూ తాడేపల్లిగూడెంలో ఆ పార్టీ జిల్లా ముఖ్యనాయకులంతా ఒక దశలో సమావేశమయ్యారు. చట్టపరంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అవకాశం లేకపోవడంతో నిరసన రూపంలో తీర్మానాలు ఆమోదం కాకుండా అడ్డుకోవాలని యోచించారు. వాస్తవానికి తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సమావేశానికి 23 మంది జడ్పీటీసీలు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన వారంతా అసంతృప్తి గళం వినిపించి సమావేశానికి దూరంగా ఉన్నారు. జడ్పీ సమావేశంలోనూ వైసీపీ రెండు వర్గాలుగా చీలి పోయింది. ఒక వర్గం చైర్‌పర్సన్‌కు మద్దతుగా నిలుస్తూ వస్తోంది. మరోవైపు జనసేనలో చేరిన జడ్పీటీసీలకు స్థానిక వైసీపీ నాయకులకు పొంతన లేదు. ఈ నేపథ్యంలో జనసేన నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఒకేరోజు నలుగురు జడ్పీటీసీలు జనసేనలో చేరారు. ఫలితంగా జిల్లా పరిషత్‌లో కూటమికి బలం చేకూరినట్టయ్యింది.

ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి వర్మ ఆగ్రహం


మాట్లాడుతున్న కేంద్ర మంత్రి వర్మ

భీమవరంటౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్రంగా ఖండించారు. భీమవరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలని, ప్రసన్నకుమార్ రెడ్డి పై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రసన్న కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఈ విషయంపై సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనితతో తాను మాట్లాడతానని వర్మ అన్నారు. వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఒక మహిళపై అనుచితంగా మాట్లాడటం ఆ సమావేశంలో చప్పట్లు కొట్టిన వైసీపీ శ్రేణుల స్పందన సభ్యసమాజం సిగ్గుతో తలదించుకు నేలా ఉందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ అధ్యక్షుడు నార్ని తాతాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట గంగరాజు, భీమవరం ఈస్ట్ మండల అధ్యక్షుడు అడబాల శివ తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళనని అవమానిస్తున్నారు..


సర్పంచ్ మేరీ

మొగల్తూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తనను అవమానిస్తున్నారని మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు పంచాయతీ పరిధిలో ఉపాధి పథకంలో చేపట్టే రహదారుల శంకుస్థాపనలో శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తనను ఎమ్మెల్యే ఫొటోకి వద్దు పక్కకు తప్పుకోమనడం ఎంతవరకు సమంజసమని, ఎస్సీ మహిళనని చులకనగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తాను ప్రొటోకాల్‌ను పాటించడంలో ఎలాంటి వివక్ష చూపలేదని వివరించారు.

పట్టిసీమ నుంచి గోదావరి జలాల విడుదల

పోలవరం, జూలై 9(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి 5,564 క్యూసెక్కుల జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేసినట్టు ఈఈ ఏసుబాబు బుధవారం తెలిపారు. గోదావరి నీటి మట్టం 15 మీటర్లకు పైబడి ఉండడంతో 16 మోటార్లు 16 పంపుల ద్వారా నీటి విడుదల చేసినట్టు వివరించారు. కృష్ణా, ఉమ్మడి పశ్చిమ డెల్టాల సాగునీటి అవసరాల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మోటార్లు, పంపుల సంఖ్య పెంచడం జరుగుతుందన్నారు.

శ్రీదేవి వేగిరాజుకు అవార్డు



భీమవరం టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): భీమవరంలోని వైద్యరాజ వేగిరాజు కృష్ణంరాజు ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు శ్రీదేవి వేగిరాజు ప్రతిష్ఠాత్మకమైన సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్స్ అవార్డు అందుకున్నారు. వైద్య రంగంలో శ్రీదేవి సేవలను గుర్తించి ట్వెల్ సంస్థ 2025 సంవత్సరానికి గాను మెడికల్ సర్వీసెస్ విభాగంలో చెన్నైలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేశారు. దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ నుంచి తనకు అవార్డు లభించినట్లు శ్రీదేవి వేగిరాజు తెలిపారు. చెన్నైలో అవార్డు అందుకుని భీమవరం విచ్చేసిన ఆమెకు ప్రకృతి ఆశ్రమం సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

జిల్లా అంతటా 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్'


రిటైల్ దుకాణాల్లో తనిఖీలు

భీమవరం క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు విద్యా సంస్థల సమీపాన ఉన్న రిటైల్ దుకాణాల్లో జిల్లా అంతటా పోలీసు యంత్రాంగం విస్తృత తనిఖీలు నిర్వహించింది. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న డీజీపీ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ నిర్వహిస్తున్నట్టు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత గుట్కా, ఖైనీ వంటి హానికర ఉత్పత్తులు విక్రయిస్తే దుకాణ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న దాడులపై ఆయన ఆరా తీశారు. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన తనిఖీల్లో సీఐలు, ఎస్‌ఐలు, ఈగల్ టీమ్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

FINANCE
గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్.
Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:207846

పాఠకులకు ముఖ్య గమనిక
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ


ద్వారకాతిరుమలలో విద్యార్థినులతో కలసి భోజనం చేస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి

మెనూ ప్రకారం ఫుడ్ అందించాలి

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి


గుండుగొలనులో గుడ్లు నాణ్యత పరిశీలిస్తున్న ప్రతాపరెడ్డి

ద్వారకాతిరుమల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): అధికారులు కక్కుర్తిపడకుండా మనస్సాక్షితో పనిచేసి విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం భోజనం అందిం చాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డి అన్నారు. ద్వారకాతిరుమల అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌లో ఉంచిన ఆహారపదార్థాల నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని ఆయన స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశామన్నారు.ద్వారకా తిరుమల గురుకులంలో వర్కర్ల కొరతను గుర్తించామని, 682 మంది విద్యార్థులకు కేవలం నలుగురు పనివారున్నారని, 80 మందికి ఒక వర్కరు ఉండాలన్నది నిబంధనని కనీసం ఇంకో ఇద్దరిని నియ మించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలతో కలసి భోజనం చేసి వంట చేసిన వారిని అభినందించారు.

పాఠశాలలు, రేషన్ షాపులు తనిఖీ

భీమడోలు జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు పాఠశాలలు, రేషన్ షాపులు, ఎంఎల్‌సీ పాయింట్లను బుధవారం విజయ ప్రతాప్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఏలూరు, భీమడోలు, ద్వారకాతిరుమల మండలాల్లో పర్యటించారు. తొలుత ఏలూరు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో వంటశాల, స్టోర్ రూమ్ పరిశీలించారు. గుడ్లు బరువు 45 నుంచి 55 గ్రాముల ఉండవలసిన గుడ్లు కొన్ని బరువు కేవలం 31 గ్రాములు ఉండం గమనించి వీటికి సంబంధించిన సప్లయర్స్ సంప్రదించి తక్కువ బరువు ఉన్న గుడ్లను వెంటనే రీప్లేస్మెంట్ చేయాలని, ఇక నుంచి ఇలాంటి పొర పాట్లు జరగకూడదని హెచ్చరించారు. ఫుడ్ మెనూ ప్రకా రంగానే ఇస్తున్నారని హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు బాగు న్నాయని విద్యార్థులు చెప్పారు. నచ్చని ఉప్మా తొలగించి ఎగ్ రైస్ ఇవ్వవలసిందిగా ప్రిన్సిపాల్‌కు సూచించారు. భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో ప్రభుత్వ రేషన్ షాపు, మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటశాలలు పరిశీ లించగా పిల్లలకు వండే రైస్‌లో విటమిన్స్‌తో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ ప్రభుత్వం ఇస్తున్నదని, ఈ రైస్ గంజి వార్చకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉండగా వాటికి విరుద్ధంగా గంజి వంచుతున్నారని, దీనిపై విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లాలో ప్రతి పాఠశాలలో గంజి వంచకుండా స్కూల్ హెడ్మాస్టర్లకు సూచనలు చేయాలని ఆదేశించారు. పాతూరు ఎంఎల్ఎస్ పాయింట్ పరిశీలించారు. రేషన్ బియ్యం రేషన్ డీలర్లకు బస్తా ప్రకారం కాకుండా తూకం ప్రకారమే రేషన్ డీలర్లకు అందజేయాలన్నారు. తనిఖీల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాణి, పౌరసరఫరాల సంస్థ డీఎం శివ రామ మూర్తి, డీఎస్‌వో విలియమ్స్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

అబ్బయ్య చౌదరికి జైలు కూడు తినిపిస్తాం..

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద కొల్లేరు మహిళల ఆందోళనకు సంఘీభావం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని

ఏలూరు రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): లీజు చెల్లించాలని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న కొల్లేరు మహిళలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. "కోట్లాది రూపాయలు ఎగ్గొట్టి, అక్రమాలకి పాల్పడిన కొఠారు అబ్బయ్య చౌదరి సహా అతని గ్యాంగ్‌ను జైలుకు పంపి తీరుతాం.. సాంబార్ అన్నం తినిపిస్తాం... ఇది జరిగి తీరుతుంది.. కొల్లేరు అంశంలో ఏ తప్పు చేయలేదంటావా ? మీడియా వేదికగా, కొల్లేరు పెద్దలు సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా" అని ప్రభాకర్ సవాల్ విసిరారు. కొల్లేరు అంశంలో కోట్ల రూపాయలు దోపిడీ చేసింది నిజం కాదా ? తండ్రి కొఠారు రామచంద్రరావుతో పర్వతనేని బాబ్జీ, రంగరాజు ద్వారా రాయబారాలు జరిపింది నిజం కాదా ? తండ్రి రూ.5 కోట్లు చెల్లిస్తాం.. తప్పు అయింది, వదిలేయండని అన్నది నిజం కాదా ? పెద్ద మనుషుల ముందు తప్పు అయింది, క్షమించాలి అంటూ నీ తండ్రి రామచంద్రరావు లెంపలు వేసుకుని క్షమాపణ అడిగింది నిజం కాదా ? నీ అబద్ధాలతో జనాన్ని ఇంకా మోసం చేయలేవు..అబ్బయ్య చౌదరి అంటూ నిలదీశారు. "మీ ప్రాణానికి ప్రాణ భయం ఉందని, లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. మీ ప్రాణం ఎవరికి అవసరం అన్నారు. మీది ఒక పిక్ పాకెట్ స్థాయి.. అలాంటి వారికి ఎవరూ కూడా ప్రాణహాని తలపెట్టాలని అనుకోరు" అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్ళు ఇష్టారాజ్యంగా పరిపాలన చేసి, ప్రజలపై దౌర్జన్యాలు చేస్తూ, ప్రశ్నించిన నాయకులను హౌస్ అరెస్టులు చేస్తూ, మహిళల మీద సైతం తప్పుడు కేసులు బనాయించి, ప్రజా నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేసి ఇబ్బంది పెట్టిన మీకు, నియోజకవర్గంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదని చింతమనేని మండిపడ్డారు.

లీజు సొమ్ములు ఇవ్వకుంటే ఇంటికొచ్చి ధర్నా చేస్తాం..

మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కొల్లేరులో చేపల చెరువులను లీజుకు తీసుకుని కోట్లాది రూపాయలు లీజు సొమ్ములు చెల్లించలేదని కొల్లేరు గ్రామాల మహిళలు, కూటమి నాయకులు బుధవారం ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. లీజు చెల్లించాలని, శ్రీపర్రు, కోమటిలంక తదితర గ్రామాల మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలో పాల్గొన్నారు. కొల్లేరు సంఘ నేతలు సైదు సత్యనారాయణ, టీడీపీ రూరల్ మండలం అధ్యక్షుడు నంబూరి నాగరాజు, నేతల రవిలు మాట్లాడుతూ అబ్బయ్య చౌదరి కొల్లేరు గ్రామాల ప్రజలకు చెల్లించవలిసిన రూ.10 కోట్లు చెల్లించలేని పక్షంలో ఆయన ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం అక్కడే వంటా వార్పు చేపట్టి తమ నిరసన తెలిపారు.


కోటదిబ్బ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న కొల్లేరు వాసులు

విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి కె.రత్నప్రసాద్


ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మౌలిక సదు పాయాల కల్పనలో నిర్లక్ష్యం చేయవద్దని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. ఏలూరు అమీనాపేట ఏటిగట్టున ఉన్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతిగృహాన్ని బుధవారం ఆయన సందర్శించారు. వసతి గృహంలో బాలలకు అందిస్తున్న సౌకర్యాలపై పరిశుభ్రత, మంచినీరు, వైద్య సదుపాయాలు, ఆహార పదార్థాల నాణ్యత, రక్షణ వస తులపైన పరిశీలించాల్సి ఉందని అందులో భాగంగా బుధవారం ఈ వసతి గృహాన్ని సందర్శించామన్నారు. కిటికీలకు దోమల మెస్ లేకపోవడం వల్ల దోమల బెడద ఉంటుందని విద్యార్థులు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వసతి గృహానికి రానటువంటి విద్యార్థుల వివరాలు సేకరించి, బడికి రాని పిల్లలని గుర్తించి వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తిరిగి పాఠశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులతో పాటు విద్యార్థులు కూడా పై విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యా ర్థుల రక్షణకు అధికారులు అప్రమత్తమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాత్రి వేళలో విష జంతువులు వచ్చే అవకాశం ఉందన్నారు.

పురుగుల మందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య



ఏలూరు క్రైం/దెందులూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వృద్ధురాలు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. దెందులూరు మండలం మలకచర్ల గ్రామానికి చెందిన పెయ్యల సీతమ్మ(60)కి ముగ్గురు సంతానం. భర్త 15 ఏళ్ల క్రితం మరణించాడు. ఇద్దరు పిల్లలు కువైట్‌లో ఉంటున్నారు. మరొకరు దెందులూరులోనే ఉంటున్నారు. కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సీతమ్మ జీవితంపై విరక్తిచెంది ఈ నెల 8న రాత్రి పురుగుమందు తాగింది. పరిస్థితి విషమించడంతో ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చేర్పించగా బుధవారం ఉదయం మృతి చెందింది.ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారమిచ్చారు. మృత దేహానికి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

చింతలపూడి, జూలై 9(ఆంధ్రజ్యోతి): మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోయిన ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మంగళవారం రాత్రి మృతి చెందాడు. చింతలపూడిలోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తూ ఈనెల 5న రాత్రి 9.30 గంటలకు స్వగ్రామం లింగపాలెం మోటార్ సైకిల్‌పై వెళ్తున్న తుల్లిమిల్లి త్రినాథ్(24) మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. చింతలపూడిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

తణుకు రూరల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని తణుకు రూరల్ మండలం ముద్దాపురంలో నిర్వహించిన దాడుల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒకరిని అరెస్ట్ చేసినట్టు తణుకు ఎక్సైజ్ సీఐ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు. బుధవారం తణుకు రూరల్ మండలం ముద్దాపురంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న తుపాకుల శివ గణేశ్‌ను అదుపులోకి తీసుకుని అతడి నుంచి 6 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సీఐ మణికంఠ రెడ్డి మాట్లాడుతూ అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ బి.లక్ష్మీ, కానిస్టేబుల్ కనక దుర్గ పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడిన వ్యక్తి మృతి

భీమవరం క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారిపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించి రైల్వే జీఆర్‌పీ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం చెరుకువాడ గ్రామ సమీపంలో ఈ నెల 1న గుర్తు తెలియని రైలు నుంచి ఓ వ్యక్తి జారిపడటంతో క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు జీఆర్‌పీ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహానికి సంబంధించి ఎవరైనా ఉంటే జీఆర్‌పీ పోలీస్ స్టేషన్ రైటర్ 97056 49492 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భార్యా పిల్లల అదృశ్యంపై ఫిర్యాదు

భీమవరం క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి) : తన భార్య పిల్లలు ఈ నెల 5వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన బెల్లం సుబ్బారావు టూటౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. టూటౌన్ ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం సుబ్బారావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నెల 5న ఆచంట వెళ్తున్నానని భార్య పిల్లలను తీసుకుని వెళ్లింది. ఫోన్ చేస్తే స్పందన లేదని, అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామారావు తెలిపారు.

కట్నం కోసం వేధిస్తున్న భర్తపై కేసు

ఉండి, జూలై9(ఆంధ్రజ్యోతి): అధిక కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఉండి పోలీసులు తెలిపారు. ఉండి మండలం మహదేవపట్నం గ్రామానికి చెందిన పాలపర్తి శాంతికు 2018 ఫిబ్రవరిలో పాలకోడేరు మండలం మోగల్లుకు చెందిన నాగయ్యతో వివాహమైంది. ఆసమయంలో రూ.1.60 లక్షల నగదును, పావు కాసు బంగారం కట్నంగా అందించారు. వివాహానంతరం దురలవాట్లకులోనై భార్య శాంతిని వేధింపులకు గురిచేస్తున్నాడు. మరో రెండు లక్షలు అధికకట్నం తీసుకురావాలంటూ శారీరకంగా మానసికంగా వేధించడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నజీరుల్లా తెలిపారు.


మల్లారంలో దగ్ధమవుతున్న ఇల్లు


దిబ్బగూడెంలో నిరాశ్రయులైన కుటుంబం

విద్యుదాఘాతంతో తాటాకిళ్లు దగ్ధం

వేలేరుపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదంలో బుధవారం మధ్యాహ్నం ఒక పూరిల్లు పూర్తిగా దగ్ధం కాగా సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. మల్లారం గ్రామానికి చెందిన పద్దం సుందరయ్య అనే వ్యక్తికి చెందిన ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో క్షణాల్లోనే ఇళ్లు, ఇంట్లోని వస్తువులు కాలిబూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో చుట్టుపక్కలవారు మంటలు అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించి చుట్టుపక్కలకు వ్యాపించకుండా అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో ఇంట్లోని వస్తువులన్ని కాలిబూడిదవడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డునపడింది. ఘటనా స్థలాన్ని రెవెన్యూ అధికారులు సందర్శించి బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. సర్వస్వం కోల్పోయిన వీరికి సీపీఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో బియ్యం, బట్టలు, వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

దిబ్బగూడెంలో ఇల్లు దగ్ధం..

జీలుగుమిల్లి: అంక న్నగూడెం పంచాయతీ దిబ్బగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ముచ్చిక చిలకమ్మ దంపతులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బుధవారం ఉదయం విద్యుత్ వైర్ల ద్వారా మంటలు వ్యాపించాయి. ఇల్లు పూర్తిగా కాలి బూడిదైంది. ఇంట్లో సామాగ్రి, దుస్తులు, రూ.50వేల నగదు, విలువైన పత్రాలు కాలిపోయాయని, ఆస్తి నష్టం రూ.3.50 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు.

దాడి కేసులో ముగ్గురికి జరిమానా

ఏలూరు క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఇంటి తగాదా నేపథ్యంలో కర్రలతో దాడి చేసి చంపుతామని బెదిరించిన ముగ్గురిపై నేరం రుజువు కావడంతో ఒకొక్కరికి వెయ్యి రూపాయలు విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల జైలు అనుభవించాలని ఏలూరు సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బండి రజని బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏలూరు వంగాయిగూడేనికి చెందిన ముక్కు గౌతమ్ కుమార్‌కు వారి ఇంటి పక్కనే ఉన్న వారితో స్థల వివాదం ఉంది. ఈ నేపథ్యంలో 2019 జూలై 21న దాసరి వీరాస్వామి, దాసరి రంగారావు, మిరియాల రాంబాబులు కలిసి ముక్కు గౌతమ్ కుమార్ అతని తండ్రిని కర్రలతో దాడి చేసి గాయపర్చి చంపుతామని బెదిరించారు. ఈ సంఘటనపై అప్పటి ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ ఎన్ఆర్ కిషోర్‌బాబు కేసు నమోదు చేసి ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు ఏలూరులోని సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ బి.హేమలత వాదించగా హెడ్‌కానిస్టేబుల్ వై.ఎస్.మూర్తి సహకరించారు.

రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు


రోడ్డు పక్కన పడిన క్షతగాత్రుడు

మొగల్తూరు, జూలై(ఆంధ్రజ్యోతి): మొగల్తూరు జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నరసాపురం నుంచి జాతీయ రహదారిపై ముత్యాలపల్లి వెళ్తున్న బైక్‌ను నల్లంవారి తోట నుంచి వస్తున్న మరో బైక్ ఢీకొనడంతో బైక్‌లపై ఉన్న ముగ్గురు వ్యక్తులు కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనంలో క్షతగాత్రులను నరసాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గాయపడిన వృద్ధురాలి మృతి

ఏలూరు క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన గుర్తు తెలియని వృద్ధురాలు ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. తేతలి - దువ్వ మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం గత నెల 24న ఢీకొనడంతో 70 ఏళ్ల వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది.ఆమెను తణుకు ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి గత నెల 26న తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆమె బుధవారం ఉదయం మృతి చెందింది. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీ గా నమోదు చేసి ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.



వాహనాల తనిఖీలు

ఏలూరు క్రైం/కామవరపుకోట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీ అధికారులు బుధవారం పలు విద్యా సంస్థలకు సంబంధించిన 63 బస్సులను తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 18 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఏలూరు ఇన్‌ఛార్జి ఆర్టీవో ఎస్.బి.శేఖర్ తెలిపారు. విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులను తరలిస్తున్న బస్సుల్లో యాజమాన్యాలు తీసుకుంటున్నా భద్రతా చర్యలను అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా పన్ను చెల్లించని, ఇన్సూరెన్సు డ్రైవింగ్ లైసెన్సు లేని తదితర అంశాలపై కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. కామవరపుకోట మండలంలో జంగారెడ్డిగూడెం ఆర్టీవో కె.డి.వి.రవిగోపాల్, ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.సత్యనారాయణమూర్తి పలు వాహనాలను తనిఖీ చేశారు.

తల్లిపై కత్తిపీటతో దాడి

ముదినేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో ఒక వ్యక్తి కన్నతల్లిపై కత్తిపీటతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన వాడవల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన ఎన్. విజయ కుమార్ తల్లితండ్రుల వద్దే ఉంటున్నాడు. తరచూ తాగిన మైకంలో తల్లిదండ్రులపై దాడి చేస్తుంటాడు. మంగళవారం రాత్రి బాగా మద్యం తాగి వచ్చి అనారోగ్యంతో మంచంలో పడి ఉన్న తల్లి మేరిమ్మ తలపై కత్తిపీటతో దాడి చేశాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడగా భర్త నాగేశ్వరరావు 108లో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ స్థలాల లీజుతో వ్యాపారాల విస్తరణ : డీపీటీవో

ఏలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ స్థలాలను లీజు తీసుకుని వ్యాపారాల విస్తరణకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ఏలూరు జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి (డీపీటీవో) షేక్ షబ్నం సూచించారు. కలిదిండి, భీమవరం, ఆకివీడుల్లో ఆర్టీసీ సంస్థకు ఉన్న ఖాళీ స్థలాలను 15 ఏళ్లపాటు లీజులకిచ్చే అంశంపై ఏలూరు జిల్లా కార్యాలయంలో వ్యాపారులతో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బంగారం, సినిమా థియేటర్లు (స్క్రీన్స్), హోటల్స్, వస్త్ర దుకాణాల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయన్నారు.

కలవపూడి సొసైటీలో నూరు శాతం వసూళ్లు

కాళ్ల, జూలై 9(ఆంధ్రజ్యోతి): కలవపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 2024-25 సంవత్సరానికి రైతుల నుంచి రుణ బకాయిలను నూరుశాతం వసూలు చేశామని సొసైటీ సీఈవో కనుమూరి మణి బుధవారం తెలిపారు. సంఘ సభ్యుల నుంచి రావాల్సిన పలు రకాల రుణాలు మొత్తం సుమారు రూ. 6 కోట్లు వసూలు చేశామన్నారు. గత 13 ఏళ్లగా నూటికి నూరు శాతం బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సహకరించిన సంఘ సభ్యులకు, సిబ్బందికి, రైతులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



రహదారుల నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాయకర్

రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

మొగల్తూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): నూరుశాతం రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తెలిపారు. బుధవారం మొగల్తూరు పంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.50లక్షల నిధులతో నిర్మించే సీసీ రహదారుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. ఉపాధి హమీ పథకంలో నరసాపురం నియోజక వర్గానికి గత ఏడాది రూ.7కోట్లు మంజూరు కాగా ఈ ఏడాది మరింత పెంచేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, సర్పంచ్ పడవల మేరి, ఉపసర్పంచ్ బోణం నర్సింహా రావు, ముక్కు పుల్లయ్యనాయుడు, వార్డు సభ్యులు, పెద్దలు జనసేన నాయకులు పాల్గొన్నారు.



బుల్లిరామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆరిమిల్లి

'బుల్లిరామయ్య సేవలు మరువలేనివి'

తణుకు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి బోళ్ల బుల్లిరామయ్య పారిశ్రామిక రంగంతో పాటు రాజకీయ రంగంలో అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో బుల్లిరామయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బోళ్ల తనదైన ముద్ర వేశారన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్తిలి ఏఎంసీ చైర్మన్‌గా దాసం ప్రసాద్

అత్తిలి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : అత్తిలి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దాసం ప్రసాద్ నియమితులయ్యారు. బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీకు ఇచ్చే ప్రాధాన్యతలో భాగంగా అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న ప్రసాద్‌ను నియమించినట్లు చెప్పారు. 50 శాతం మహిళలతోపాటు బీసీ, ఎస్సీలను డైరెక్టర్లుగా నియమించామన్నారు. వైస్ చైర్మన్‌గా కడలి రామాంజనేయులు, డైరెక్టర్లుగా దువ్వాపు విజయ, కలిగితి దయానందమూర్తి, కానూరి సుభాష్‌బాబు, కాసగాని రామకృష్ణ, కోలా లక్ష్మీనారాయణ, నంబూరి చంద్రరాజు, పాలకుర్తి రవికుమార్, రాజపోతు సత్యవతి, షేక్ నూర్జహాన్, తోట రాజ్యలక్ష్మి, బద్దేటి పార్వతి, వెలగల వెంకటలక్ష్మి, కోడెల్లి ప్రియాంక నియమితులయ్యారన్నారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

భీమవరం రూరల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో బుధవారం భీమవరంలోని ఏఆర్‌కేఆర్ పాఠశాల ఆవరణలో ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంఘటన్ కార్యదర్శి సుమన్, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యంరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి వర్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. ఏబీవీపీ భీమవరం విభాగ్ కన్వీనర్ డిన్ను చందు, జిల్లా కన్వీనర్ రాయి వెంకట్, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

'రక్తదానం మహా దానం'

భీమవరంటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి):రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దని రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుండు కిషోర్, మండ విజయ్‌భాస్కర్, కోశాధికారి బోండా సుబ్బారావు అన్నారు. రాయలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ భవనంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందన్నారు అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లను అందించారు. ఎ.సత్య సురేష్, ఎ.మంగేష్ పాల్గొన్నారు.

నేడు టీచర్స్, పేరెంట్ ఆత్మీయ సమావేశం

పాలకొల్లు అర్బన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని పాఠశాలల్లో గురువారం నిర్వహించే టీచర్స్, పేరెంట్స్ సమావేశానికి విచ్చేయాలని కూటమి నాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌ను ఆయన నివాసానికి వెళ్లి బుధవారం ఎంఈవో గంగాధరశర్మ, సిబ్బందితో ఆహ్వానం పలికారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ కొత్తగా పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో పాఠశాలల్లో సదుపాయాలు, ఇతర అంశాలను పేరెంట్స్ నుంచి తెలుసుకునేందుకు అవకాశం లభిస్తుందని, ఉపాధ్యాయులకు ప్రయోజనకరమన్నారు.

గుట్కా విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు

ఉండి/పాలకోడేరు, జూలై9(ఆంధ్రజ్యోతి): గుట్కా, నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆకివీడు సీఐ జగదీశ్వరరావు, ఉండి ఎస్ఐ నజీరుల్లా ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఆర్‌పీఅగ్రహారంలోని కిరణా దుకాణంలో వారు తనిఖీలు చేశారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల సమీపాన వున్న దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేశామన్నారు.

412 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం..

పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామంలోని ఒక కిరాణా షాపులో గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్న చెక్కా శ్రీనాథ్‌ను అదుపులోకి తీసుకుని రూ.2,140 విలువ చేసే 412 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని హెచ్‌సీ కిషోర్ బాబు తెలిపారు.

'గ్రామాభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి'

మొగల్తూరు,జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ కార్యదర్శులు, సిబ్బందితో బుధవారం ఆమె సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు, మౌలిక వసతుల కల్పనపై రూపొందించాల్సిన ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. గ్రామ సభలో వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేదిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను, చేపట్టాల్సిన పనులను ప్రణాళికలో పొందుపర్చాలన్నారు. ఈవోపీఆర్‌డీ నవీన్ కిరణ్, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏవో అబ్దుల్ రహీమ్ తదితరులు సూచనలు చేశారు.

నేడు, రేపు.. విద్యుత్ నిలుపుదల ప్రాంతాలు

తాడేపల్లిగూడెం, జూలై 9(ఆంధ్రజ్యోతి) : తాడేపల్లిగూడెం పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డుల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఉండే పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమం ఈనెల 10, 11వ తేదీల్లో చేపట్టినట్టు మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు తెలిపారు. 10వ తేదీన 14వ వార్డు నుంచి 35వ వార్డు వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11వ తేదీన ఒకటో వార్డు నుంచి 13వ వార్డు వరకు పనులు జరుగుతాయన్నారు. ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తుట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాని ఆయన కోరారు.



పాలకొల్లులో తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన



తణుకు పట్టణంలో ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



ఆకివీడు గాంధీజీ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

దేశవ్యాప్త సమ్మె విజయవంతం

» స్తంభించిన వాణిజ్య లావాదేవీలు
» కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు

అఖిల భారత సమ్మెలో భాగంగా బుధవారం వామపక్షాలు, అనుబంధ సంఘాల మద్దతుతో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది. లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని ఆక్వా, రైస్‌మిల్లు, సొసైటీ ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, సివిల్‌సప్లై, మునిసిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శనలు చేశారు.

భీమవరంటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా భీమవరం పట్టణంలో భారీ పదర్శనలు నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం, ప్రకాశం చౌక్, అంబేడ్కర్ సెంటర్ మీదుగా కార్మికులు ఎర్ర జెండాలు చేతపట్టుకుని పట్టణ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ ఆఫీస్ వద్ద సీఐటీయూ పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరరావు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పీడీఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడారు. సభలో యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె.భువనేశ్వర్, ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి.గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు/పాలకోడేరు/కాళ్ల/ఉండి : కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రధాని మోదీ మెడలు వంచే వరకు కార్మికులు పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్వీ గోపాలన్ అన్నారు. ఆకివీడు గాంధీజీ సెంటర్‌లో సమావేశం నిర్వహించి, ర్యాలీ నిర్వహించారు. పాలకోడేరు మండలం పాలకోడేరు సెంటర్‌లో సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్.లారెన్స్ కుమారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సీఐటీయూ నాయకులు డి.కళ్యాణి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. అనంతరం రావిచెట్టు సెంటర్ వరకు భారీ ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. కాళ్ల మండలం కాళ్లలో సీఐటీయూ మండల అధ్యక్షుడు గొర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉండి మండలం ఉండి బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వద్దకు సీఐటీ యూ జిల్లా నాయకుడు ధనికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

● నరసాపురంటౌన్:కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి శివాలయం సెంటర్ వరకు భారీ ప్రదర్శన జరిగింది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.త్రిమూర్తులు, కవురు పెద్దిరాజు మాట్లాడారు.

● తణుకు : కార్మికులను కట్టుబానిసలుగా మార్చే మోదీ సర్కార్ ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ అన్నారు. పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయం వద్ద సభ నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూసీ నాయకులు బొద్దాని నాగరాజు, సికిలే పుష్పకుమారి పాల్గొన్నారు.

●తాడేపల్లిగూడెం/పెంటపాడు: తాడేపల్లిగూడెం పట్టణంలో సమ్మె ప్రభావంతో ఆర్థిక లావాదేవీలు స్తంభించాయి. తాడేపల్లిగూడెంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వాటి అనుబంధ సంస్థల ప్రతినిధులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. పెంటపాడులో సీఐటీయూ సమ్మె విజయ వంతంగా ముగిసింది. సీఐటీయూ నాయకులు సిరపరపు రంగారావు, చిర్లా పుల్లారెడ్డి, జే.శ్యామలాకుమారి, బంకురు నాగేశ్వరరావు అన్నారు. దూలం ప్రసాద్ పాల్గొన్నారు.

● పాలకొల్లు అర్బన్:పాలకొల్లు పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు పాల్గొని సమ్మె విజయవంతం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామమోహన్, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, నాయకులు జవ్వాది శ్రీనివాస్, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు.

● గణపవరం: గణపవరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సెంటర్‌లో మానవహారంగా నిరసన ప్రదర్శన చేశారు.

● పెనుగొండ/ఆచంట : పెనుగొండ గ్రామ పంచాయతీ పార్కు నుంచి వాసంశెట్టి వీరన్న స్మారక స్తూపం వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఆచంట మండలం ఆచంట కచేరి సెంటర్‌లో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్ మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు.



జట్లపాలెంలో కరపత్రాలను అందజేస్తున్న వలవల బాబ్జి, టీడీపీ నాయకులు



పేరుపాలెంలో పథకాల బ్రోచర్‌లను అందిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి రామరాజు.



పండితవిల్లూరులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసిన పితాని వెంకట్

ప్రజలు మెచ్చేలా ప్రభుత్వ పాలన

» ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ
» 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాలు

తణుకు, జూలై9(ఆంధ్రజ్యోతి): ప్రజలు మెచ్చే విధంగా ప్రభుత్వ ఏడాది పాలన ఉందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 32,33వ వార్డుల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ నేత ప్రసన్నకుమార్ మహిళలను కించపర్చేలా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆయా వార్డులో పంక్చర్ షాపు వద్ద బైక్‌కు గాలి పట్టారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

● తాడేపల్లిగూడెం అర్బన్/పెంటపాడు: తాడేపల్లిగూడెంలో పట్టణంలోని 34, 35వ వార్డులలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి పాల్గొని స్థానికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథరాజు, కళ్యాణం రామచంద్రరావు, షేక్ బాజి పాల్గొన్నారు.పెంటపాడు మండలంలో ఉమామహేశ్వరం, జట్లపాలెం గ్రామాల్లో వలవల బాబ్జి ఆధ్వర్యంలో ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, బండారు వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్‌చౌదరి, పాశం బులి వెంకట రమణ, కుదుళ్ళ చంద్రశేఖర్, వల్లేపల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

● పోడూరు: పండిత విల్లూరులో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్, పలువురు నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి గణపతినీడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● మొగల్తూరు: సూపర్ సిక్స్ పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని టీడీపీ నరసాపురం నియోజక వర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు తెలిపారు. బుధవారం పేరుపాలెం నార్త్, సౌత్ గ్రామాల్లో తొలిఅడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జి.నాగరాజు, కె.నాగవర్మ తదితరులు పాల్గొన్నారు.

● గణపవరం : గణపవరం మండలం అర్ధవరంలో ఉంగుటూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అద్దేపల్లి వాసురాజు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

● ఉండి :ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు అన్నారు. కోలమూరులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జి పేరిచర్ల బాలరాజు, కళ్లేపల్లి సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

● పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు 22వ వార్డులో మాజీ కౌన్సిలర్ వట్టం గణేష్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ ఇన్‌చార్జి అల్లం తాతాజీ, బూత్ కన్వీనర్ బీరక శ్రవణ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

'అధికారులను బెదిరిస్తే చర్యలు తప్పవు'

పాలకొల్లు అర్బన్, జూలై9(ఆంధ్రజ్యోతి):అధికారులను బెదిరించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పాలకొల్లు తహసీల్దార్ యడ్ల దుర్గాకిషోర్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విలేకరి ముసుగులో ఓ వ్యక్తి తననూ, తమ కార్యాలయంలో విధులు నిర్వహించే మహిళా వీఆర్‌వో మహాలక్ష్మిని సమాచారం కావాలని విసిగించడం, బెదిరించడం చేస్తున్నాడని వివరించారు. ఏ సమాచారమైనా అడిగితే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే తగిన సమయం ఇవ్వాలన్నారు. విధులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. సమావేశంలో పట్టణ, మండల వీఆర్‌వోలు పాల్గొన్నారు.

'రేషన్ కార్డుల్లో మార్పులు చేసుకోవాలి'

ఆకివీడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మృతి చెందిన, వలసలు వెళ్లినా.. వివాహం కారణంగా వేరే రాష్ట్రానికి, దేశానికి వెళ్లినా.. చదువు నిమిత్తం వెళ్లినా.. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకుని మార్పులు చేసుకోవాలన్నారు.

బొండాడపేటలో డ్రెయిన్ తవ్వకం పనులు

కాళ్ళ, జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రామంలో మురుగునీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ గుడ్ల మధుసూదనరావు తెలిపారు. బొండాడపేట గ్రామంలో సుమారు కిలోమీటరు మేర మురుగు డ్రెయిన్ తవ్వకం పనులను బుధవారం గ్రామ పెద్దలతో కలిసి ఆయన పరిశీలించారు. పంచాయతీ నిధులు రూ. 2.40 లక్షలతో డ్రెయిన్ తవ్వకం పనులు చేస్తున్నట్టు తెలిపారు. ఎంపీటీసీ గుత్తికొండ సత్యనారాయణ, టీడీపీ నాయకులు దాసరి వెంకటరామరాజు, గుడ్ల వరాహవతారం, పంచాయతీ కార్యదర్శి మణికంఠ పాల్గొన్నారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెస్సర్స్ దుర్గ గాయత్రి ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ నం.ఎఫ్30 ఎఫ్34, తెటలి సబ్ స్టేషన్ సమీపాన, తణుకు, పశ్చిమ గోదావరి-534218. నం.2) శ్రీమతి ఎస్. నవుదు సూర్య జ్యోతి, భర్త ఎస్. నవుదు త్రిమూర్తులు, నం.2-142, తణుకు మండలం, మండపాక, పశ్చిమగోదావరి జిల్లా-534218. నం.3) శ్రీ ఎస్. నవుదు త్రిమూర్తులు, తండ్రి వెంకట రావు, నం.2-142, తణుకు మండలం, మండపాక, పశ్చిమగోదావరి జిల్లా-534218 వారి నుండి 07.05.2025 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 06.05.2025 నాటికి మొత్తము రూ.12,37,710/- (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల పది మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
(శ్రీమతి ఎస్.నవుదు సూర్యజ్యోతి భర్త ఎస్.నవుదు త్రిమూర్తులుకు చెందిన ఆస్తి)
పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం మున్సిపాలిటీ, ఆర్ఎస్ నం.1/1ఎ, ఖాళీ స్థలం యొక్క 121 చ.గ.ల మొత్తం విస్తీర్ణం గల డి.నం.10-32-1ఎ, సమీపాన గల ఆస్తి యావత్తు సరిహద్దులు : తూర్పు : రోడ్ - 40అ., పశ్చిమం : బోధె -39 అ.లు, దక్షిణం: బండి వెంకటలక్ష్మి స్థలం - 27 అ.లు, ఉత్తరం : గంధం సత్యవతి స్థలం - 28 అ.లు, అన్ని అనుభోగ హక్కులతో కలుపుకొని ఖాళీ స్థలం యొక్క 121 చ.గ. విస్తీర్ణం పై సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ 5,00,000/-
(రూపాయలు ఐదు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది	ప్రదేశం
01-08-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు శాఖ, నం.18-5-8, 9 & 10, రాష్ట్రపతి రోడ్, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - 534211. టెలిఫోన్ నం.08819-225844, సెల్ నం.9390545673

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు శాఖ, నం.18-5-8, 9 & 10, రాష్ట్రపతి రోడ్, తణుకు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్- 534211 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08819-225844, సెల్ నం.9390545673లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 08.07.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001,CIN-L65110TN1904PLC001287.
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

రైతు సేవా కేంద్రాల్లో 'అన్నదాత సుఖీభవ' జాబితా

పాలకోడేరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారుల వివరాలు రైతు సేవ కేంద్రాల వద్ద ప్రదర్శనకు ఉంచుతున్నట్టు ఏవో బి.సంధ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని రైతులు రైతుసేవాకేంద్రంలో గల గ్రీవెన్స్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని, ఈనెల 12 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు అన్ని సొసైటీలు, ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

'రైతు పొలాల్లో పండ్ల తోటల పెంపకం'

నరసాపురం రూరల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రైతు పొలాల్లో పండ్ల తోటల పెంపకం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రామకృష్ణంరాజు తెలిపారు. దానిలో భాగంగా 36 మంది రైతులకు సంబంధించిన 36.12 ఎకరాల్లో కొబ్బరి, మామిడి వంటి పండ్లను పెంచేందుకు మొక్కలు నాటామన్నారు. ఇంకా ఎవరైనా ఆసక్తిగల రైతులు ముందుకొస్తే పండ్ల మొక్కలను అందిస్తామన్నారు.

కోడి పందేలపై దాడి

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): బంగారుగూడెంలో కోడిపందేలు నిర్వహిస్తున్న పందెం రాయుళ్లను బుధవారం రూరల్ పోలీసులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. పందెం గాళ్ల నుంచి రూ. 30,700 నగదు, 3 కోళ్ల, 8 మోటారు సైకిళ్లు, ఐదు కత్తులు స్వాధీనం చేసుకున్నట్టు రూరల్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కలర్ ప్రింటర్ అందజేత

పెంటపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అభినందనీయమని ఎంఈవో-2 టీవీ.రామకృష్ణ అన్నారు. పెంటపాడులో మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఎం.పుష్పవతి వద్ద విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి చల్లా గోవిందు బుధవారం పాఠశాలకు కలర్ ప్రింటర్‌ను అందజేశారు. హెచ్ఎం శిరుమామిళ్ళ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన
మహారాజ శ్రీ నరసాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.NO.36/2018 in O.S.NO.185/2015
Between: వెలగల వెంకట రెడ్డి ... పిటీషనరు/డిక్రీ హోల్డార్
and
పెదపాటి ఆది లక్ష్మి అనే పేపదిటి ఆది లక్ష్మి ... రెస్పాండెంటు /జడ్జిమెంటు డేటర్
To
పెదపాటి ఆది లక్ష్మి అనే పేపదిటి ఆది లక్ష్మి భర్త: లేటు చల్లారావు, వయస్సు56సంవత్సరాలు శ్రీ sc కమ్యూనిటీ హాల్, గొంది, నరసాపురం మండలం.
పై నెంబరు వారంటు అమలు గ్రంధములో జడ్జిమెంట్ డేటర్ యొక్క ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది. 28-07-2025వ తేదిన ఉదయం గం. 10.30ని.ల లగాయతు పైన తెలిపిన కోర్టు నందు వేలం ద్వారా విక్రయించబడును. కావున కావలసినవారు వేలంలో పాల్గొని క్రియం పొందగలరు.
West Godavari District, Narasapuram Sub Registar District, Narasapuram Mandal, Gondi Village. Zeroyath wet Land in Extant of Ac.o.23 Cents of Land out of Ac.01-17 Cents in R.S.No.63/4 and Ac.0-20 Cents of Land Zeroyath wet Land out of Ac.0-65 Cents of Land in R.S.No.65/3, the total Extant of the said two items of land is a common plot comes to ac.0-43 cents of wet land in gondi village of narasapuram mandal bounded by.
East : Land of Medicherla Ramanjaneyulu
West : Land of Dobbala Anandam and Gubbala Vara Lakshmi
South: Land of Gubbala Venkateswarlu
North: Land of Pedapati Sangeetha and Kavuru Gopala Krishna
D.H.R. Value: Rs.2,00,000/-
Amina. Value: Rs.8,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరు)
మేడపాటి వెంకట రామారెడ్డి
న్యాయవాది
పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా
పాలకొల్లు
ది.07.07.2025

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఉండి బ్రాంచ్- 21289, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534199

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
ఏబియల్ లోన్ ఖాతా నెంబరు : 36722432082

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉండి బ్రాంచ్-21289, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)) ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13 (2) ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు : మెస్సర్స్ హర్షిల్ వాటర్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్ : కట్టా వీరాస్వామి సుధీర్, ఇంటి నెం.6-12, అర్ధమూరు రోడ్, చెరుకువాడ, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534199. హామీదారు : శ్రీమతి కట్టా రవి సూర్యహాస్ రోజ, భర్త : వెంకటేశ్వర రావు, ఇంటి నెం.6-12, అర్ధమూరు రోడ్, చెరుకువాడ, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534199. ఆస్తి చిరునామా : శ్రీమతి కట్టా రవి సూర్యహాస్ రోజ, భర్త : వెంకటేశ్వర రావు, డోర్ నెం.10-102, 10వ బ్లాకు, ఉండి గ్రామపంచాయితీ ఏరియా, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534199 వారి బకాయి మొత్తం తేది.02-04-2025 నాటికి రూ.13,06,387.00 (అక్షరాలా పదమూడు లక్షల ఆరు వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్లు, ఛార్జీలు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.03.04.2025 న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. తేది.02-05-2025న ఈనాడు (తెలుగు), హాన్స్ ఇండియా (ఇంగ్లీషు) పత్రికా ప్రచురణ చేయడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్సు నందలి రూల్స్ 6 & 8 లతో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము ది.04.07.2025 న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకామునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా రూ.13,06,387.00 మరియు తేది.02.04.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్లు, ఛార్జీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉండి బ్రాంచ్-21289, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతల/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు
పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి ఎస్ ఆర్ ఓ లిమిట్స్, ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయతీ ప్రాంతం ఉండి గ్రామం, ఐటెమ్ నంబర్ 1 మరియు 2 లోని ఆస్తి యొక్క మొత్తం 458.00 చదరపు గజాలు లేదా 384.00 చదరపు మీటర్ల రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 699/3ఎ1, తేదీ. 13.07.2016. ఆర్.సి.సి స్లాబ్ రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ ఓల్డ్ డోర్ నెం: 10- 97 కొత్త డోర్ నెం:10-102 (పన్ను రసీదు ప్రకారం) 10వ వార్డు శ్రీమతి కట్టా రవి సూర్యహాస్ రోజా భర్త : వెంకటేశ్వర రావు., డాక్యుమెంట్ నెం:1459/2016. తేదీ: 13.07.2016.
1వ ఐటమ్ : 396.00 చదరపు గజాల స్థలం ఈ క్రింది సరిహద్దులలో ఉంది: తూర్పు: సంగ ఛానల్, దక్షిణం: కట్టా సుబ్బారావు & ఇతరుల స్థలం, పడమర: కట్టా నారాయుడు స్థలం ఐటెం నెం. 2లో కొంత విస్తీర్ణం & కొంత విస్తీర్ణం, ఉత్తరం: కట్టా రామన్న స్థలం.
2వ ఐటమ్ : 62.00 చదరపు గజాల స్థలం లేదా 52 చదరపు మీటర్ల స్థలం ఈ క్రింది సరిహద్దులలో ఉంది: తూర్పు : ఐటమ్ నెం.1 లోని స్థలము, దక్షిణం : కట్టా నారాయుడు గారి స్థలము, పడమర : గౌడ వీధి, ఉత్తరం : కట్టా నాగేశ్వరరావు స్థలం.
పైన పేర్కొన్న అంశాలు 1 మరియు 2 స్థలాలు ఒకే ప్లాట్లో భూమిపై పక్కనే ఉన్నాయి. మరియు దాని మొత్తం విస్తీర్ణం 458 చదరపు గజాల స్థలం లేదా 384 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఉండి గ్రామం & పంచాయతీలో గ్రౌండ్ ఫ్లోర్ డోర్ నెం. 10-102, అసెస్‌మెంట్ నెం. 1449 మరియు 1వ అంతస్తు డోర్ నెం. 10-102/1, ఉండి పంచాయతీ యొక్క అసెస్‌మెంట్ నెం. 1450తో కూడిన ఆర్‌సిసి భవనం.
ప్రదేశం : ఉండి
తేది : 04.07.2025
సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా